నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 3, సెప్టెంబర్ 2023 16 పేజీలు



## పనిచేసే చోట మహిళలను గౌరవించాలి



16లో...

# బదిలీలు, పదోన్నతులకు మోక్షం



- కోర్టు తీర్పుతో నిరీక్షణకు తెర
- నేటి నుండి దరఖాస్తుల స్వీకరణ
- ఈ నెల 12న సీనియారిటీ జాబితా ప్రకటన
- అక్టోబర్ 3న బదిలీల ఉత్తర్వులు

వివరాలు 2లో..

ప్రభాతవార్త, సూర్యాపేట

సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయులు, సంఘాల నాయకులు సుదీర్ఘ పోరాటం చేశారు. ఏళ్ల తరబడి బదిలీలు, పదోన్నతులు కల్పించకపోవడంతో దశల వారీగా ఆందోళనలు చేపట్టారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. 2015లో పదోన్నతులు కల్పించారు. 2017లో బదిలీలు చేశారు. ఆ తరువాత ఇంత వరకు బదిలీలు, పదోన్నతులు కల్పించలేదు. ఈ క్రమంలోనే ఉపాధ్యాయ సంఘాల నాయకులు పోరాటాలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం బదిలీలు జరపాలని నిర్ణయించి కటాఫ్ డేట్ ఫిబ్రవరి 1గా నిర్ణయించి ఈ ఏడాది జనవరిలో దరఖాస్తులను స్వీకరించింది. కొందరు ఉపాధ్యాయులు దరఖాస్తులు కూడా చేసుకున్నారు.



## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్ జాబితాలో ఉండే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్




ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:
18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్ జాబితాలో ఉండే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శనివారం రోజున హైద్రాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధనపు కలెక్టర్లు,ఆర్డీవోలు, ఎన్నికల విభాగం అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ రాష్ట్రంలో 18 సంవత్సరాలు వయస్సునిండిన ప్రతి ఒక్కరు తమ వివరాలు నమోదు చేసుకొని ఓటు హక్కు పొందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.



2లో...

## ఈ వృథాకు బాధ్యులెవరు?

వృథాగా పోతున్న మంచినీరు పట్టించుకోని సిబ్బంది

చిట్యాలరూరల్, ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఉపరితల ట్యాంకులపై పర్యవేక్షణ కరువైంది. ఒకవైపు అవసరాలకు సరిపడా నీరు సరఫరా చేయక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే మరోవైపు వృథాగా పోతున్నా తాగునీటి అధికారుల అలసత్వాన్ని బహిర్గతం చేస్తుంది. నీటిని ట్యాంకులకు నింపే సిబ్బంది విద్యుత్ మోటార్లు ఆన్ చేసి వెళ్ళిపోతున్నారు. దీంతో ఆయా గ్రామాల్లోని ట్యాంకులు నిండి పొర్లిపోతున్నాయి.



2లో...

## జోరుగా ఇసుక తరలింపు

- అడ్డు అదుపులేకుండా చెలరేగుతున్న ట్రాక్టర్ల యజమానులు
- పట్టించుకోని అధికారులు

దేవరకొండ, ప్రభాతవార్త : అడ్డు అదుపులేకుండా కాచారం చివర్లో ఉన్న వాగునుండి రోజుకు 30నుండి40 ట్రాక్టర్లకు పైగా రాత్రి పగలు తేడాలేకుండా అక్రమంగా కాచారం మీదుగా ఇసుక తరలిస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. శనివారం ఉదయం 9గంటల ప్రాంతంలో మండలంలోని కాచారం మీదుగా యదేచ్ఛగా 4ట్రాక్టర్లు ఒకదానివెంట ఒకటి ఎలాంటి భయం లేకుండా గ్రామంలోని ప్రజలు చూస్తుండగా దేవరకొండకు తరలించారు.



2లో...

# బదిలీలు, పదోన్నతులకు మోక్షం

మొదటి పేజీ తరువాయి

ఈ నేపథ్యంలో బదిలీల షెడ్యూల్ ప్రకటించగా స్పౌజ్ బదిలీల విషయంలో 10 పాయింట్లు ఇవ్వవద్దని పలువురు ఉపాధ్యాయులు కోర్టును ఆశ్రయించగా స్టే ఇచ్చింది. కోర్టు ఆదేశాలకు అనుగుణంగా తాత్కాలికంగా బదిలీలను ప్రభుత్వం నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఎట్టకేలకు అన్ని విషయాలను పరిశీలించి వివారించిన కోర్టు బదిలీలు, పదోన్నతులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో కోర్టు మార్గదర్శకాల ప్రకారం ప్రభుత్వం ఇందుకు సంబంధించి షెడ్యూల్ ప్రకటించింది. గతంలో బదిలీల నిమిత్తం చేసుకున్న ధరఖాస్తులను సైతం పరిగణనలోకి తీసుకుని నేటి నుండి చేసుకునే ధరఖాస్తులు కూడా స్వీకరించి సీనియారిటీ జాబితాలను రూపొందించనున్నారు. గతంలో బదిలీల కోసం రాష్ట్రంలో 78 వేల ధరఖాస్తులు అందినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఇందులో 58 వేలు సక్రమంగా ఉన్నట్లు వారు మాత్రమే బదిలీలకు అర్హులని అధికారులు నిర్ణయించినట్లు సమాచారం. ప్రస్తుత ం బదిలీలకు కటాఫ్ తేది సెప్టెంబర్ 1గా నిర్ణయించడంతో ధరఖాస్తులు కూడా మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే బదిలీలు, పదోన్నతులకు సంబంధించి షెడ్యూల్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. నేటి ను ండి ఈ నెల 5 వరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు స్వీకరించనున్నారు. నేటి ను ండి ప్రారంభమయ్యే బదిలీల ప్రక్రియ అక్టోబర్ 3న ముగియనుంది. కోర్టు తీర్పు నేపథ్యంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులకు అదనంగా ఇచ్చే 10 పాయింట్లను తొలగించారు. ముందుగా ఈ నెల 15న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల బదిలీలను చేపట్టి ఆ తరువాత స్కూల్ అసిస్టెంట్లను ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి కల్పిస్తారు. ఈ నెల 23, 24న వారిని బదిలీ చేయనున్నారు. ధరఖాస్తులు చేసుకున్న అనంతరం ఈ నెల 6, 7న ఆన్‌లైన్ అప్లికేషన్ కాపీలను జిలా ్ల విద్యాశాఖ అధికారులకు అందజేయాలి. 8, 9న ధరఖాస్తులు చేసుకున్న ఉపాధ్యాయుల పేర్లను డిస్‌ప్లే చేస్తారు. 10, 11న ఏమైనా అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తారు. 12, 13న సీనియారిటీ జాబితా ప్రకటిస్తారు. 14న ఎడిట్ ఆప్షన్లు ఉంటాయి. 15న ఆన్‌లైన్ ద్వారా ప్రధానోపాధ్యాయుల బదిలీ జరుగుతుంది. 16న ప్రధానోపాధ్యాయ పోస్టుల ఖాళీలను ప్రకటిస్తారు. 17 నుండి 19 వరకు స్కూల్ అసిస్టెంట్స్‌ను ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు కల్పించే ప్రక్రియ జరుగుతుంది. 20, 21న ఖాళీ స్కూల్ అసిస్టెంట్ పోస్టులను ప్రకటిస్తారు. 21న స్కూల్ అసిస్టెంట్‌లకు వెబ్ ఆప్షన్లు ఉంటాయి. 22న ఎడిట్ ఆప్షన్ అవకాశం కల్పించారు.

23, 24న స్కూల్ అసిస్టెంట్‌ల బదిలీలు జరుగుతాయి. 24న స్కూల్ అసిస్టెంట్‌ల ఖాళీలు ప్రకటిస్తారు. 26 నుండి 28 వరకు సెకండరీ గ్రేడ్ టీచర్లను స్కూల్ అసిస్టెంట్‌లుగా పదోన్నతులు కల్పిస్తారు. 29 నుండి అక్టోబర్ 1 వరకు ఎస్‌జిటిల బదిలీలకు వెబ్ ఆప్షన్లకు అవకాశం ఇచ్చారు. అక్టోబర్ 2న ఎస్‌జిటి ఎడిట్ ఆప్షన్లు ఉంటాయి. అక్టోబర్ 3న ఎస్‌జిటి, భాషా పండితులు, పిఇటిల బదిలీలు జరుగుతాయి. 5 నుండి 19 వరకు అప్పీలు చేసుకునే అవకాశం ఉంది. ఈ ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లోనే జరుగుతుంది. ఏకకాలంలో నిర్వహిస్తారు. స్కూల్ అసిస్టెంట్లు పదోన్నతుల ద్వారా భర్తీ అయిన స్థానాల్లో ఎస్‌జిటిలకు పదోన్నతులు కల్పించి బదిలీలు చేస్తారు. అభ్యంతరాలు ఉంటే అప్పీలు చేసుకునే అవకాశం ఉంది. సీనియారిటీ జాబితాను రూపొందించేందుకు అనుసరించాల్సి న మార్గదర్శకాలను సైతం విద్యాశాఖ విడుదల చేయాల్సి ఉంది. జనవరిలో బదిలీలకు సంబంధించి షెడ్యూల్‌లో పలు మార్పులు చేశారు. ఉపాధ్యాయులు 8 స ంవత్సరాలు, ప్రధానోపాధ్యాయులు 5 సంవత్సరాలు ఒకే చోట పనిచేస్తుంటే బదిలీ చేస్తారు. కటాఫ్ డేట్ సెప్టెంబర్ 1గా నిర్ణయించడంతో మరి కొంత మందికి బదిలీలు జరిగే అవకాశం ఉంది. ఆన్ డ్యూటీ ఉపాధ్యాయ సంఘాల నేతలు సీనియారిటీలో 10 పాయింట్లు ఇవ్వడం సరైంది కాదని కోర్టు వ్యతిరేకించింది. పదవీ విరమణకు మూడేళ్లలోపు ఉంటే బదిలీలు చేయరు. సీనియారిటీ జాబితా రూపొందించేందుకు అందుకు అనుగుణంగా మార్గదర్శకాలు జారీ చేయలేదని పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు అంటున్నారు. స్కూల్ అసిస్టెంట్ సీనియారిటీ పదోన్నతుల విషయంలో సమస్యలు ఏర్పడవచ్చని భావిస్తున్నారు. ఈ విషయంలో స్పష్టత రావాల్సి ఉందని పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు అంటున్నారు. వికలాంగుల విషయంలో 40 శాతం అంగవైకల్యాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోర్టు పేర్కొనగా జనవరిలో ప్రభుత్వం విడుదల చేసిన షెడ్యూల్‌లో 70 శాతం అంగవైకల్యాన్ని అర్హతగా గుర్తించాలని పేర్కొన్నారు. ఈ విషయంలో విద్యాశాఖ ఏమి స్పష్టత ఇవ్వనుందో వేచి చూస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఏళ్ల తరబడి బదిలీలు, పదోన్ నతులకై నిరీక్షిస్తున్న ఉపాధ్యాయుల సమస్యలకు ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించడ ం, కోర్టు తీర్పు ఇవ్వడంతో తెర పడింది.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్ జాబితాలో ఉండే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి



మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2వ ఓటరు జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమంలో భాగంగా గత నెల 21 నుండి ఈనెల 19 వరకు నిర్వహిస్తున్న నూతన ఓటరు నమోదు, ఓటర్ జాబితా మార్పులు, సవరణలు తొలగింపులు కొరకు ఫారం 6,7,8 ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. బూత్‌స్థాయి అధికారులు, సూర్వైజర్లు ఇంటింటికి తిరుగుతూ ఓటర్ నమోదు అవగాహన కల్పించడం జరుగుతుందని వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. కళాశాల విద్యార్థుల వయస్సు అర్హత గల వారిని గుర్తించి వివరాలు నమోదు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జనాభా నిష్పత్తి,లింగ నిష్పత్తి ప్రకారంగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని దివ్యాంగ ఓటర్లకు ప్రత్యేక మార్కింగ్ చేయడం జరుగుతుందని తప్పులు లేని స్పష్టమైన ఓటర్ జాబితా రూపొందించడంపై చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్‌లు, జె. శ్రీనివాస్,హేమంత్ కేశవ్ పాటిల్, ఆర్‌డిఓలు చెన్నయ్య, శ్రీరాములు, రవి, యూనిట్ 2 డిప్యూటి కలెక్టర్ దామోదర్, ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ వృథాకు బాధ్యులెవరు?

మొదటి పేజీ తరువాయి

ట్యాంకులలో నీరు నింపే ప్రతిసారి గంటల తరబడి నీరు వృథా అవుతోంది. చిట్యాల మండలం ఎలికట్టె గ్రామంలోని సుందరయ్య కాలనీలోని ఉపరితల ట్యాంకులో నీరు నిండింది.సరఫరా నిలిపివేయాల్సి ఉండగా సిబ్బంది సకాలంలో స్పందించలేదు. దీంతో గంటల తరబడి తాగునీరు వృథాగా పోతుంది. ట్యాంకులో నీరు నింపే ప్రతిసారి ఇదే పరిస్థితులు నెలకొంటుందని స్థానికులు తెలిపారు. దీంతో తాగునీరు వృథాగా పోవడమే కాకుండా సమీపంలోని ప్రాంతమంతా బురదమయమవుతుందన్నారు.అలాగే నీరు సమీపంలోని ఇళ్లల్లోకి చేరడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీవాసులు పలువురు వాపోతున్నారు. నీటి వృథా కాకుండా అధికారులు, పాలకులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## జోరుగా ఇసుక తరలింపు

మొదటి పేజీ తరువాయి

ప్రతి రోజు కావారం,శుక్ర తంగా గ్రామాల మీదుగా రాత్రి పగలుతేడా లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నా స్థానిక పోలీసులుగాని, విజిలెన్స్, పంచాయతీశాఖలు చూసి చూడనట్లు వదిలేస్తున్నారని,ఇసుక అక్రమ రవాణాను అరికట్టలేక పోతున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ట్రాక్టర్లతో ఇసుక తరలిస్తున్న క్రమంలో రోడ్లు గుంతలు పడి వాహనదారులు, పరిసర ప్రాంత రైతులు ఇబ్బందులు పడుతున్నారు.ఈ అక్రమ ఇసుకరవాణాను పట్టించుకునేవారు లేరని,దీనిని అరికట్టడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సంబందిత అధికారులు వాగునుండి తరలిస్తున్న అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.

## నాలుగు లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టుది : గన్నా




చిలుకూరు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : ఈ నెల 11 నుండి 17 వరకు జరిగే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయ్యాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని సీతారామపురం గ్రామంలో జరిగిన సిపిఐ కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.నిజాం నిరంకుశ పాలనలో దొరలు, జమిందారులు,పటేల్ పట్వారీల దౌర్జాన్యాలు, నిర్బంధ పన్నులు, వెట్టిచాకిరి, అంటరానితనం నిరక్ష్యరాస్యతతో వేదించబడుతున్న సందర్భంలో చిలుకూరులో జరిగిన అష్టాంధ్ర మహాసభ స్ఫూర్తితో వేలాది మంది ప్రజలు తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని 4500 మంది ప్రాణత్యాగం చేశారని గుర్తు చేశారు. నాలుగు లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదేనన్నారు. అలివేలు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మండలకార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండల్, కార్యదర్శులు ఎస్‌కె సాయిబెల్లి, ఆంజనేయులు, కొండా కొటయ్య, దొడ్డా వెంకటయ్య, రామ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి

చిలుకూరు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : మండలంలోని వివిద గ్రామాలతో పాటు రామాపురం గ్రామంలో కీర్తిశేషులు, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై యస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ మాజీ శాసనసభ్యురాలుఉత్తమ్ పద్మావతిరెడ్డి వై యస్ ఆర్ విగ్రహానికి పూలమాల వేచి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వై యస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కీత వెంకటేశ్వర్లు, ఎస్,కె హస్నా, రాయబారపు వెంకటేశ్వర్లు, బాగ్దాద్ తదితరులున్నారు.


# సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేయాలి



హుజూర్‌నగర్ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : నాగార్జునసాగర్ ఎడమ కాలువకు సాగు నీటిని విడుదల చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ అనుబంధ కిసాన్‌సెల్ ఆధ్వర్యంలో శనివారం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, కిసాన్‌సెల్ అధ్యక్షులు పులిచింతల అంజిరెడ్డిలు మాట్లాడుతూ సాగర్ ఆయకట్టు పరిధిలో బోర్లు, బావుల కింద వేసుకున్న పంట పొలాలు ఎండిపోతునా ్నయని, త్రాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే స్పందించి ఎడమ కాలువకు నీటిని విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాముల శివారెడ్డి, ఎండి.నిజాముద్దీన్, కస్తాల శ్రావణ్‌కుమార్, రాజానాయక్, గల్లా వెంకటేశ్వర్లు, బాచిమంచి గిరిబాబు, ముశం సత్యనారాయణ, కుక డపు మహేష్, ఎడవెల్లి వీరబాబు, రేపాకుల కోటయ్య తదితరులుపాల్గొన్నారు.

**ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు..**

పట్టణ కాం గ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగతనేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్‌లు పూలమాలవేసి నివాళులర్పించారు.



## టిడిపి పార్టీకి సోమగాని నరేందర్‌గౌడ్ రాజీనామా

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ నల్లగొండ పార్లమెంట్ అధికార ప్రతినిధిగా ఉన్న పట్టణానికి చెందిన సోమగాని నరేందర్‌గౌడ్ శనివారం టిడిపికి రాజీనామా చేస్తూ ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబుకు ఫ్యాక్స్, ట్విటర్ ద్వారా రాజీనామా పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ గత కొంతకాలంగా నల్లగొండ పార్లమెంట్ పరిధిలో, హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో టిడిపి రా ష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, పార్లమెంట్ ఇంఛార్జ్ బంటు వెంకటేశ్వర్లు, పార్లమెంట్ అధ్యక్షులు శేఖర్‌రెడ్డిల అనాలోచిత అర్థంలేని నిర్ణయాలతో అసమర్ధులను, అనర్హులను పార్టీపరంగా ప్రోత్సహించడం, టిడిపిలో 15 సంవత్సరాల అనుభవం, సమర్ధత కలిగి పార్టీ కోసం పని చేస్తున్న తనపై 6 పోలీస్ కేసులు నమోదయా ్యయని, ఉస్మానియా యూనివర్సిటీలో బిఎస్సీ, బియిడి, ఎం.ఎ. పిహెచ్‌డిలాంటి ఉన్నత చదువులు చదివి పార్టీ కోసం పని చేస్తున్న తనకు తగిన ప్రాధాన్యం, గుర్తింపు ఇవ్వకపోవడం వలన మనస్తాపంతో టిడిపి పార్టీకి,ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని తెలిపారు.

## అవుట్ సోర్సింగ్ వర్కర్లను రెగ్యులర్ చేయాలి

*చిట్యాల, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త*



మున్సిపాలిటీలో పనిచేయుచున్న అవుట్ సోర్సింగ్ వర్కర్లను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 6 నుండి సమ్మెను తలపెట్టినట్లు మున్సిపల్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సమ్మె నోటీస్‌ను మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, మున్సిపల్ కమీషనర్‌లకు అందజేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తమ జీవితాలు బాగుపడతాయనే ఆశతో తెలంగాణ ఉద్యమంలో, సకల జనుల సమ్మెలో పాల్గొన్నామని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అవుట్ సోర్సింగ్ పద్దతిలో పనిచేసే వర్గాలను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారని, ఇట్టి హామీని అమలు చేయాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయం ఎదుట సమ్మె చేయనున్నట్లు వారు సమ్మె నోటీస్‌లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఏనుగు వెంకట్‌రెడ్డి, పాల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ డ్రైనేజిని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్

*చిట్యాల, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త*



మున్సిపాలిటీలోని 9వ వార్డులో గల ఓపెన్ డ్రైనేజిని శనివారం మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పరిశీలించారు. వాటిపై సిమెంట్ పలకలు వేయిస్తానని చైర మ్న్ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మున్సిపల్ చైర్మన్‌కు ధన్యవాదాలు తెలిపారు. వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, బిఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

*చిట్యాల, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త*



జనసేన పార్టీ అధినేత, సినీ హీరో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను మున్సిపల్ కేంద్రంలో ఆయన అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అరటి పండ్లు, బిస్కెట్‌లను పంపిణీ చేశారు. అంతకు ముందు స్థానిక దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవన్ కళ్యాణ్ అభిమానులు బొలుగూరి నాగరాజు, జిట్టా శేఖర్, ఉలికి ఉసిరాం, ఏర్పుల నరేష్, చిత్రగంటి నవీన్, జిట్టా శ్రీకాంత్‌శ్రీ, రవి, బోయ శశి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక

*సూర్యాపేట కల్చరల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త*

సూర్యాపేట జిల్లా నుండి నలుగురు ఉపాధ్యాయులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డి. శ్రీనివాస్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు(నూతనకల్), ఎం. పవిత్ర(గడ్డిపల్లి), వెంకటరామనర్సమ్మ(వెంపటి), కె. నాగయ్య(గోరెంట్ల)లను ఎంపిక చేస్తూ పాఠశాల విద్య సంచాకులు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. సెప్టెంబర్ 4వ తేదీన వీరంతా డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, హైద్రాబాద్‌లో మద్యాహ్నం 2 గంటల వరకు రిపోర్టు చేయాలని ఉత్తర్వులు అందినట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో బిజెపి సీనియర్ నేత మృతి

*నల్లగొండ అర్బన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త*



బిజెపి సీనియర్ నాయకులు ఒరుగంటి రాముల శనివారం పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. బిటిఎస్‌లో రోడ్డు దాటుతుండగా ఆటో ఢీకొట్టడంతో తీవ్ర గాయాలైన రాములును ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిజెపి నాయకులు నాగం వర్షిత్‌రెడిడ , యామా దయాకర్ హాస్పిటల్‌కు వెళ్లి మృతునికి నివాళులర్పించారు. అదే విధంగా రాములు మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆసుపత్రిలో ఆయన పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వట్టిపల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. జిల్లా బిజెపి సీనియక్ నాయకులు ఒరుగంటి రాములు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం పట్ల హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ మృతుని కుమారుడు ఒరుగంటి వంశీతో ఫోన్‌లో మాట్లాడి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసినట్లు పార్టీ నాయకులు తెలిపారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

*నల్లగొండ అర్బన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త*



జనసేన అధినేత, సినీ నటుడు పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా శనివారం పట్టణంలోని ఎన్‌జి కళాశాల వద్ద అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తిరుపతిరెడ్డి, సురేష్, గణేష్, మధు, కొంపల్లి వెంకట్, పున్నం రాంబాబు, కారింగు కుమారస్వామి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నిడమనూరులో ఘనంగా బోనాల సంబరాలు

*నిడమనూరు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన నిడమనూరులో శనివారం గ్రామ దేవత ముత్యాలమ్మ, బోనాల పండుగను ఘనంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆడపడుచులు, మహిళలు బోనాలు ఎత్తుకుని గ్రామ వీధుల గుండా ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారకు. మామిడి తోరణాలు కట్టి మొక్కులు తీర్చుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, గ్రామ ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు, భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్య క్రమంలో ఉన్నం శ్రీనివాసరావు, నల్లబోతు వెంకటేశ్వర్లు, ఉన్నం ఈశ్వర్, సంక్రాంంతి నారాయణ, మెరుగు మధు, అశోక్, ఉన్నం ఉష, శివ, ఉన్నం శ్రీధర్, కోమటి వెంకన్న, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్ఆర్ వర్ధంతి

*మర్రిగూడ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త*



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతిని శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ ఫ్లెక్సీకి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముద్దం నర్సింహగౌడ్ మాట్లాడుతూ జన హృదయనేత వ్యవసాయాన్ని పండుగ చేసి అన్నదాతల మోముపై చిరునవ్వులు విరబూయించిన గొప్ప మహనీయుడు వైఎస్ఆర్ అని, ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టడం, అన్ని కులాలు, మతాల వారికి చదువుకునేందుకు అవకాశం కల్పించిన మహనీయుడు అని ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం స ంపాదించుకున్న వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బేత వెంకటేష్ యాదవ్, సిరపంగి శ్రీనివాస్, వెన్నమనేని సుధాకనర్‌రావు, మాధవుని కృష్ణయ్య, బండ యాదయ్య, ధర్మ, సాయిశంకర్, నరసింహ, దేవేందర్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## హామీలు అమలు చేయాలని తహసీల్దార్‌కు వినతి


*మర్రిగూడ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి మెరుగు రమేష్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్, మందుల సైదులు ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బేత వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ మర్రిగూడకు 100 పడకల ఆసుపత్రి మంజూరు చేసి మంత్రి హరీష్‌రావు ఇచ్చిన హామీని నిలుపుకోవాలన్నారు. శివన్నగూడెం రిజర్వాయర్‌ను పూర్తి చేసి రైతులకు సాగు, తాగు నీరు అందించాలని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, రేషన్ కార్డులు, ఫించన్లు అ ందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జున, సాయిశంకర్, సాయి, శ్రీను, యాదయ్య, నరసింహ, ధర్మ, శివ తదితరులు పాల్గొన్నారు.

## జానయ్యపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలి

*సూర్యాపేట రూరల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త*



వట్టె జానయ్యపై అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని తెలంగాణ రాష్ట్ర విద్యావంతుల వేదిక న్యాయ విభాగం అధ్యక్షులు చలకాని వెంకట్‌యాదవ్ అన్నారు. గాంధీ నగర్‌లోని జానయ్య నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జానయ్య పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. మంత్రి జగదీష్‌రెడ్డి అధికార బలంతో బడుగు బలహీన వర్గాలను చిత్రహింసలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఇటువంటి చర్యలకు పాల్పడితే రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఇకనైనా పద్దతి మార్చుకుని కేసులను విరమింపజేయాలన్నారు. ఈ సమావేశంలో అచ్యుత్ యాదవ్, సాదం బలరాం యాదవ్, నోముల సైదులు యాదవ్, శేషు యాదవ్, మల్లిఖార్జున్ యాదవ్, అల్లి వేణు యాదవ్, నారాయణ, వెంకట యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాంధీ నియామకం

కోదాడ రూరల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

సంఘటితంగా ఉంటేనే సమస్యలను పరిష్కరించుకోవచ్చని, సమస్యలను పరిష్కరించుకోవడానికి అవకాశం ఉంటుందని, అందుకోసమే యూనియన్ల ఏర్పాటు అని జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కారింగుల అంజన్‌గౌడ్ అన్నారు. శనివారం పట్టణంలోని మార్కెట్ కమిటీ గెస్ట్ హౌజ్‌లో కోదాడ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుల సమావేశానికి ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఆయన నియోజకవర్గ అధ్యక్షులుగా పిడమర్తి గాంధీని నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ గత దశాబ్దన్నర కాలంగా ఎలక్ట్రానిక్ మీడియాలో జర్నలిస్టుగా పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలికితీస్తూ జర్నలిస్టు వృత్తిలో నిబద్దతతో పనిచేస్తున్నారన్నారు. అనంతరం గాంధీ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. అందరి సహకారంతో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. జర్నలిస్టులకు, వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు పడిశాల రఘు, టియుడబ్ల్యుజెహెచ్ - 143 నియోజకవర్గ అధ్యక్షుడు వంగవీటి శ్రీనివాసరావు, మాతంగి సురేష్, మరికంటి లక్ష్మణ్, పూర్ణచందర్‌రావు, గంధం వెంకట నారాయణ, చింతలపాటి సురేష్, నందిపాటి వెంకన్న, కుడుముల సైదులు, మాతంగి సైదులు, గోపాల్, శ్రీకాంత్, తంగెళ్లపల్లి లక్ష్మణ్, నజీర్, శ్రీహరి, సత్యరాజు, రమేష్, మల్లయ్య, రామారావు, వేణుగోపాల్, గోపి, నరేష్, బుచ్చి రాములు, బసవయ్య, మహమూద్ పాల్గొన్నారు.



# సాగర్ నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలి



మునగాల, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

సాగర్ నీటిని విడుదల చేసి ఎండుతున్న వరి పంట పొలాలను కాపాడి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం అధ్యక్షులు చందా చంద్రయ్య, కార్యదర్శి దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గణపవరంలో ఏర్పాటు చేసిన రైతు సంఘం సమావేశంలో వారు మాట్లాడుతూ నాగార్జున సాగర్ ఎడమ కాలువ కింద రైతులు వేల రూపాయలు పెట్టుబడి పెట్టి వరి సాగు చేయగా వర్షాలు లేక వేసిన వరి పైర్లు ఎండిపోతున్నాయని రైతులు తీవ్ర ంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అదే విధంగా బావులు, బోర్లు కింద కరెంట్ సక్రమంగా రాక వరి పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వెంటనే ప్రభుత్వ ం స్పందించి వరి పొలాలకు తఙ్ల పద్దతిలో నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు దాసరి యల్లయ్య, పగిళ్ల సైదులు, కందుల కనకయ్య, చందా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ వర్ధంతి

కోదాడ రూరల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్బంగా కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి శనివారం పట్టణంలోని ప్రధాన రహదారిపై గల వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా నాగిరెడ్డి మాట్లాడుతూ జన హృదయనేత వ్యవసాయాన్ని పండుగ చేసి అన్నదాతల మోముపై చిరునవ్వులు విరబూయించిన గొప్ప మహనీయుడు వైఎస్ఆర్ అని, ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టడం, అన్ని కులాలు, మతాల వారికి చదువుకునేందుకు అవకాశం కల్పించిన మహనీయుడు అని ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం స ంపాదించుకున్న వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జలంధర్, రామకోటయ్య, పాషా, హరి పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

మునగాల, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని విజయరాఘవపురం గ్రామశాఖ యూత్ కాం గ్రెస్ కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ గౌరవాధ్యక్షులుగా దొ ంగరి సురేష్, అధ్యక్షులుగా ఉడుముల నరేష్, ప్రధాన కార్యదర్శిగా బొడ్డుపలి ్ల శ్రీకాంత్, కోశాధికారిగా పాలపాటి రాజశేఖర్, ఉపాధ్యక్షులుగా గుడుగుంట్ల రంజిత్, సోమపంగు మధు, వడ్లమూడి నరేష్, సహాయ కార్యదర్శులుగా చెవుల రవితేజ, ఉడుముల సందీప్, రేపల్లె చంటి, పల్లపు రవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ ్యక్షులు గోదేశి నాగేశ్వరరావు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు అశోక్, సుంకరి పిచ్చయ్య, గోదేశి లింగయ్య, నెమ్మాని రవి, సుంకర రమేష్, సుంకర వెంకటేశ్వర్లు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వట్టె జానయ్యయాదవ్ పై పెట్టిన కేసులు ఎత్తివేయాలి



పావిరాల నర్సింహ

రామన్నపేట, సెప్టెంబరు 2 ప్రభాతవార్త

సూర్యాపేటకు చెందిన బి.సి. బిడ్డ వట్టె జానయ్యయాదవ్ పై అధికార టీఆరెస్ పార్టీకి చెందిన మంత్రి జగదీశ్వర్‌రెడ్డి పెట్టించిన అక్రమ కేసులను భేషరతుగా ఎత్తివేయాలని బి.ఎస్పీ నకిరెకల్ నియోజకవర్గ ఉపాద్యక్షులు పావిరాల నర్సింహ్మయాదవ్ దిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జానయ్య బి.సి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు అండగా ఉంటున్నాడని కక్ష్యపూరితంగా అగ్రవర్గానికి చెందిన రాష్ట్ర మంత్రి జగదీశ్వర్‌రెడ్డి అక్రమంగా కేసులు బనాయించి వేధింపులకు గురిచేయడం హేయమైన చర్యని వెంటనే కేసులను ఎత్తివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లి మల్లయ్యయాదవ్, పార్టీ మండల అద్యక్షులు మేడి సంతోష్, గూని రాజు, ప్రధాన కార్యదర్శి నకిరెకంటి నర్సింహ గట్టు రమేష్ పాల్గొన్నారు.




## ఆలయ అభివృద్ధికి సహకరిస్తా



నడిగూడెం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో గంగమ్మ తల్లి దేవాలయ నిర్మాణ పనులను శనివారం కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చేపట్టిన ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలకు తెలంగాణ రాష్ట్రం ప్రతిబింబమన్నారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను కలిగి ఉండాలన్నారు. గంగమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌వి ండో చైర్మన్ గోసుల రాజేష్, సర్పంచ్ నాగేశ్వరరావు, యాతాకుల మధుబాబు, బండారు గురవయ్య, నాగలక్ష్మి, సైదులు, వెంకన్న, లింగయ్య, నరేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎఎన్‌ఎంల సమస్యలు పరిష్కరించాలి

నడిగూడెం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో పనిచేసే రెండవ ఎఎన్‌ఎంలు గత నెల 16 నుండి నిరవధిక సమ్మె చేస్తున ్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమని, వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్ కోరారు. సరీ ్వసను క్రమబద్ధీకరించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఎఎన్‌ఎం పోస్టుల భర్తీకి జారీ చేసిన నోటిఫికేషన్ రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 18 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని కనబర్చడం సరైంది కాదన్నారు. గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్న రెండవ ఎఎన్‌ఎంల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సుధీర్ కోరారు.

## ఉపాధ్యాయుడి మృతికి సంతాపం

నడిగూడెం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్‌లో పిజిటి తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న మచ్చ రామకృష్ణ శనివారం గుండెపోటుతో మృతి చెందడంతో ఎంఈవో సలీం షరీఫ్, ప్రిన్సిపాల్ షరీఫ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతాపం తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన మరణంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు శోకసంద్రంలో మునిగారు. నిత్యం పాఠశాలకు వచ్చి విద్యాభోదన చేసే ఉపాధ్యాయుడు మృతి చెందిన వార్త వారిని తీవ్ర ఆవేదనకు గురి చేసింది.

## యూరియా కొరతను నివారించాలి

కోదాడ టౌన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

ఖరీఫ్‌లో సాగు అవసరాలకు కావాల్సినంత యూరియాను కొరత లేకుండా రైతులకు అందుబాటులో ఉంచాలని తెలంగాణ తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ పంటల సాగు విస్తీర్ణంపై ప్రభుత్వం ముందస్తుగా సరైన అంచనాలను, ప్రణాళికను రూపొందించకపోవడం వలనే యూరియా కొరత ఏర్పడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగా యూనియాను సరఫరా చేసి ఉంటే రైతులు పనులు మానుకుని దుకాణాల ముందు పడిగాపులు కాయాల్సిన దుస్థితి పట్టేది కాదన్నారు. సొసైటీల్లో లాగా ఫర్టిలైజర్ షాపుల్లో కూడా యూరియాను ఎమ్మార్పీ ధరకే అమే ్మలా వ్యవసాయశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## దైవచింతనతోనే మానసిక ప్రశాంతత

సూర్యాపేట కల్చరల్, సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త

ఆధ్యాత్మిక దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని తాళ్లగడ్డ శ్రీశ్రీశ్రీ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ తల్లిని ఆయన దరి ్శంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అలయ ంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. అదే విధంగా ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, వర్షాలు బాగా కురిసి పంటలు మంచిగా పండాలని ఆకాంక్షించారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారం చేసిన అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు

సూర్యాపేట కల్చరల్, సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త



శబరినగర్‌లోని అయ్యప్ప స్వామి దేవాలయ నూతన కమిటీ సభ్యులు శనివారం ఆలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రమాణ స్వీ కారం చేశారు. ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు వారి చేత ప్రమాణ స్వీ కారం చేయించారు. అన ంతరం నూతన అధ్యక్షులు బెలిదె శ్రీనివాసులు మాట్లాడుతూ ఆలయ ప్రతిష్టను పెంచడానికి తమ వంతు కృషి చేస్తామని, పారదర్శకంగా పనిచేసి ప్రతి రూపాయి జమా ఖర్చులు ప్రతి నెలా కమిటీ సభ్యులకు, భక్తులకు తెలియజేస్తామన్నారు. ఆలయ పరిరక్షణ కోసం అంకితమవుతాయని వారు ప్రమాణ ం చేశారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు, సన్నిహితులు, భక్తులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. నూతన కమిటీ సభ్యులకు ఆలయ బాధ్యతలను అప్పగించారు.

## ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

సూర్యాపేట రూరల్, సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త



గ్యాస్ ధరలు తగ్గించినందుకు గాను శనివారం భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ వద్ద ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్యాస్ లేని పేద కుటుంబాలందరికీ ప్రధాన మంత్రి ఉజ్వల గ్యాస్ యోజన పథకం ద్వారా అందరికీ ఉచితంగా గ్యాస్ అందించడం జరిగిందన్నారు. ఉజ్వల గ్యాస్‌కు రూ. 400, జనరల్ గ్యాస్ సిలిండర్‌కు రూ. 200 తగ్గించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రేట్లు తగ్గించినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం పన్నును ఎందుకు తగ్గించుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళా మోర్చా నాయకులు పాల్గొన్నారు.

## వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి

నకిరేకల్, సెప్టెంబర్ 02 (ప్రభాతవార్త :



దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతిని నకిరేకల్‌లో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్ర పటానికి కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎండి యూసుఫ్, చనగాని రాజశేఖర్, వంటెపాక నక్షత్, మహేష్, వెంకటేష్, నాగరాజు, ముత్తయ్య, ప్రభు, ముత్యాలు, సంపంగి, ఎల్లేష్, పవన్, జాని, రవీందర్, ప్రసాద్, జావిద్ తదితరులు ఉన్నారు.

# నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

### - సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నల్లగొండటౌన్ సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త



నిరుద్యోగం, అధిక ధరల సమస్యలను పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అధిక ధరలు, నిరుద్యోగం, ఉపాధి కల్పనలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. నల్లగొండలో జరిగిన సిపిఎం జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో యువత 65శాతం ఉన్నారు. చరిత్రలో ఎన్నడు లేనంత గరిష్ట స్థాయికి నిరుద్యోగం పెరిగిందనా ్నరు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని బిజెపి పార్టీ ఎన్నికలలో వాగ్దానంచేసి గెలిచిన తర్వాత ఆ హామీని విస్మరించి నిరుద్యోగులకు తీరని అన్యాయం చేస్తుందన్నారు. నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు రోజు రోజుకు పెంచుతూ సామాన్యుల నడ్డి విరుస్తుందన్నారు. మోడీ ప్రభుత్వం 9ఏళ్ల పాలనలో రూ.100 లక్షల కోట్ల అప్పును చేసి ప్రజలపై చరిత్రలో ఎన్నడు లేనంతగా ఆర్థిక భారాలను మోపుతుందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఏఎంఆర్‌పి, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలో తీవ్ర కరువు ఛాయలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పోసిన నారుమ ళ్ల ఎండిపోతున్నాయని సాగు చేయడానికి నీరు లేకపోవడంతో పొలాలు దున్నలేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సాగర్ ఆయకట్టు ప్రాంతంలో రైతులు ఆందోళన చేస్తున్నారని పేర్కొన్నారు. రైతుల ఆందోళనలను దృష్టిలో పెట్టుకొని వెంటనే నీటి విడుదలకు చర్యలు చేపట్టాలని సిపిఎం నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం డిమాండ్ చేస్తుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, డి.మల్లేశం, బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, సయ్యద్ పాషా, సిహెచ్.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను కలిసిన గౌడ సంఘం నాయకులు

నకిరేకల్, సెప్టెంబర్ 02 (ప్రభాతవార్త :



నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామంలో గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ బిల్డింగ్ నిర్మాణంకు మొదటి విడత మంజూరైన రూ.10లక్షలతో బిల్డింగ్ స్లాబ్ పనులు పూర్తి చేయగా మిగిలిన పనుల పూర్తి చేసేందుకు బిఆర్ఎస్ నాయకులు గౌడ సంఘం నాయకులు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను కలిసి మరొక రూ.10లక్షలు కోరగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మంజూరు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు, గౌడ సంఘం నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు వనం చందర్‌రావు, ఎంపిటిసి ఇమడపాక లక్ష్మీ వెంకన్న, దోసపాటి వెంకటనారాయణ, జిల్లా జానయ్య, గోనె నర్సింహ్మారావు, చింతమల్ల శ్రీను, గౌడ సంఘం అధ్యక్షుడు కొప్పు నర్సయ్య, కొల్లు నర్సయ్య, కొప్పు సత్తయ్య, పుట్ట నాగయ్య, బెజవాడ లక్ష్మీనారాయణ, నాగయ్య, సైదులు, శంకర్, శ్రీను, సైదులు, జానకమ్మ తదితరులు ఉన్నారు.

## మార్వాడీల వ్యాపారాలను అడ్డుకోవాలి

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త

మార్వాడీల వ్యాపారాలను అడ్డుకోవాలని, గ్రామంలో వారి వల్ల ముందునుండి ఉన్న చిన్న చితక వ్యాపారస్తుల జవనం దుర్భరమవుతుందని వారిని నార్కట్‌పల్లిలో వ్యాపారాలు పెట్టుకోకుండా చూడాలని నార్కట్‌పల్లి మండల వ్యాపారస్తులు గ్రామ సర్పంచ్‌కు వినతి పత్రం అందజేశారు.కార్యక్రమంలో షాప్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు అర్థం శ్రీనివాస్, బెల్లి దశరథ, బోయపల్లి శ్రవణ్ గౌడ్, బోద వెంకన్న, కొప్పు అంజన్ గౌడ్, పసునూరి శివరామ్, గంగాధర్, కనుకుర్తి శ్రీను, కె.శంకరాచారి, దబ్బేటి కనకారావు, రమేశ్ రెడ్డి, బి.సంతోష్, కన్నెబోయిన లింగస్వామి, కనుకుర్తి యాదగిరి, యమగాని వీరకుమార్ తదితరులు పాల్గొన్నారు.




## పట్టణ అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే


నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త



నార్కట్‌పల్లి పట్టణ పార్టీ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి ,కుమారుడు దీపక్‌ల నూతన గృహప్రవేశం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య మరియు స్థానిక ఆర్యవైశ్యులు, బిఆర్ఎస్ నాయకులు.శనివారం పట్టణ కేంద్రంలోని ఆయన నూతన స్వగృహంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు.అనంతరం విష్ణుమూర్తికి శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్యులు, నాయకులు బొబ్బలి దేవేందర్, బండారు శ్రీనివాస్, పసునూరి దయాకర్, అలంపల్లి కిషన్,దోసపాటి వేణు, వాజిద్ అలీ,తదితరులు పాల్గొన్నారు.

## పరీదుద్దీన్‌ను పరామర్శించిన నాయకులు

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త



అనారోగ్యంతో బాధపడుతున్న బిఆర్ఎస్ నాయకులు ఫరీదుద్దీన్‌ను రాష్ట్ర హోంశాఖామాత్యులు మహమూద్ అలీ , మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బీఆర్ఎస్ నాయకులు ఎండి.రహీంఖాన్‌తో కలిసి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## సిబిల్‌తో సంబంధం లేకుండా ఋణాలు ఇవ్వాలి

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని బ్యాంకులు రైతులకు సిబిల్ స్కోర్‌తో సంబంధం లేకుండా ఋణాలు నిలుపుదల చేయడం సరికాదని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ము యాదయ్య ఒక ప్రకటనలో కోరారు.ఇది రైతు వ్యతిరేక చర్యగా అభివర్ణిస్తూ రైతులకు వెంటనే సిబిల్ తో సంబంధం లేకుండా పంట ఋణాలను పూర్వపు పద్ధతిలో ఇవ్వాలని ఆయన కోరారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

చింతపల్లి,2సెప్టెంబర్,(ప్రభాతవార్త):
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సిపిఐ మండల కార్యదర్శి పోలె వెంకటయ్య అన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చింతపల్లి మండల సమితి సమావేశం సిపిఐ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామి పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తున్నాయని అన్నారు. ఈ పథకాన్ని పకడ్బందిగా అమలు చేసి రోజు వారీ వేతనం600లు ఇవ్వాలని సంవత్సరానికి 200ల రోజులు పని కల్పించాలని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఇంటి స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి 5లక్షలు,పార్టీలకు అతీతంగా దళితులందరికీ దళితబంధు, ధరఖాస్తు చేసుకున్న ప్రతి బిసికి బిసి బంధు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. అనంతరం చింతపల్లి మండల వ్యవసాయ కార్మిక సంఘం నూతన కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా కర్మేటి కృష్ణయ్య,ఉపాధ్యక్షుడుగా వరికుప్పల




రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా వేముల బుచ్చయ్య, సహాయ కార్యదర్శిగా గ్యార పరశురాములు, కోశాధికారిగా సంబారి శంకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో వాకిటి పెద్దయ్య, కంబాలపల్లి లక్ష్మయ్య, వెంకులు, ఎల్లయ్య,వీరయ్య, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



## నిరసన దీక్షకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ నేతలు

దేవరకొండ,2సెప్టెంబర్,(ప్రభాతవార్త):
మెగా డిఎస్సీని నోటిఫికేషన్ ఇవ్వాలని ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షకు కాంగ్రెస్ నేతలు మద్దతు ప్రకటించారు.శనివారం దేవరకొండ పట్టణంలో చేపట్టిన నిరసన దీక్షకు టిపిసిసి సభ్యులు కేతావత్ బిల్యానాయక్ ,ఏఐసిసి నాయకులు రామావత్ జగన్‌లాల్‌నాయక్, అఖిల భారత జాతీయ కాంగ్రెస్ కోఆర్డినేటర్ నేనావత్ కిషన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వాడిత్య రమేష్‌నాయక్‌లు మద్దుతు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, తెరాస ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న నిరుద్యోగ భృతిని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో చేరికలతో ప్రతిపక్షాల బేజారు

డిండి, సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త
ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రతిపక్షాలను నమ్మరని నల్గొండ జిల్లా బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు,దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ తెలిపారు.శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డిండి మండలం కుందేలుబాయి తండా గ్రామ పంచాయతీ పరిధిలోని శమాలబాయి తండాకు చెందిన 20కుటుంబాలు ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి గులాబీ కండువాలను కప్పి ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనను కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.కరడుగట్టిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు భారీగా బీఆర్ఎస్ పార్టీలో చేరుతుండడంతో జాతీయ పార్టీలు బేజారు అవుతున్నాయని చెప్పారు. దీంతో ఆ పార్టీలకు భారీ షాక్ తగులుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.రెండోస్థానం కోసం బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పోటీ పడుతున్నాయని ఆయన వివరించారు. పార్టీలు ముఖ్యం కాదని,అభివృద్ధి ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ప్రతి పక్షాలను నమ్మి మోసపోవద్దని కోరారు. ఆపార్టీలను నమ్మి మోసపోతే గోసపడుతారని తెలిపారు. అభివృద్ధి పథకాలు కొనసాగాలంటే తిరిగి బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి



తెచ్చుకోవాలని కోరారు.కల్లి బొల్లి మాటలను నమ్మవద్దని కోరారు. అధికారంలోకి రావడానికి అమలు కాని మాటలను చెబుతున్నారని,ఆపార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రతి గడప ప్రభుత్వ పథకాలు చేరాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు అధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వర్‌రావు, పిఎసిఎస్ చైర్మన్ తం నాగార్జున్‌రెడ్డి,మాజీ ఎంపీటీసీ పర్వతాలు, జబ్బార్,బొడ్డుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మెగా డిఎస్సీ ప్రకటించాలి

దేవరకొండ,2సెప్టెంబర్,(ప్రభాతవార్త):
రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఇందుకు వెంటనే మెగా డిఎస్సీని నోటిఫికేషన్ ఇవ్వాలని ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షుడు నేనావత్ కుమార్ నాయక్ డిమాండ్ చేశారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ బల్మూర్ పిలుపుమేరకు శనివారం దేవరకొండ పట్టణంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కుమార్‌నాయక్ మాట్లాడుతూ 25వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండగా కేవలం 5వేలకు మాత్రమే నోటిఫికేషన్ విడుదల చేయడం సరికాదన్నారు.ప్రభుత్వం మెగా డిఎస్సీ ప్రకటించకపోతే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సుజిత్ యాదవ్, ఎర్ర నగేష్, కార్తీక్, సక్కు , కుమార్, ఫయాజ్, ఆంజనేయులు, గిరి యాదవ్, శ్రీకాంత్, హనుమ, వెంకటయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కనకదుర్గమ్మ ఐదవ వార్షికోత్సవం

హాలియా, (ప్రభాతవార్త. సెప్టెంబర్ 2:
హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేట గ్రామంలోని కనకదుర్గమ్మ అలయ ఐదవ వార్సికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా రాష్ట్ర మాజీ అప్కాబ్ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి, హాలియా మాజీ మార్కెట్ చైర్మన్ నీలిమామహేందర్‌రెడ్డి దంపతులు అలయంలో ప్రత్యేక పూజా కారన్రకమాలు నిర్వహించి చండీ హోమం నిర్వహించారు. అదే విధంగా మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని జరిపించారు. కార్యక్రమంలో మాజీ పీఈవో కీసర యుగేందర్‌రెడ్డి, యడవల్లి నరేందర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, కీసర రాంరెడ్డి, కౌన్సిలర్ వెంకటయ్య, చాపల సైదులు, వెంకట్‌రెడ్డి, చాపల వెంకన్న, మర్రి మధు, కనకదుర్గమ్మ కమిటీ సభ్యులు, యువకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల అరోగ్య భద్రతకు భరోసా సీఎంఆర్ఎఫ్ః ఎమ్మెల్యే

హాలియా, (ప్రభాతవార్త. సెప్టెంబర్ 2:



పేద ప్రజల ఆరోగ్య భద్రతకు సీఎంఆర్ఎఫ్ భరోసాగా ఉందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శనివారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిడమనూరు మండలం వంగాలగూడెం గ్రామానికి చెందిన సింగం సుజాతకు మంజూరైన 1,50,000 రూపాయల విలువల గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈసందర్బంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాజకీయాలకతీతంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్నామన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి

హాలియా, (ప్రభాతవార్త. సెప్టెంబర్ 2:



మహనేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని హాలియా మున్సిపాలిటీలోని ప్రధాన సెంటర్‌లో అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి అధ్యక్షతన శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేసి ప్రజలకు అనేక పథకాలను ప్రవేశపెట్టారని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, సీనియర్ నాయకులు మిట్టపల్లి వాసులు, టౌన్ అధ్యక్షులు వెంపటి శ్రీనివాస్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, గౌని రాజారమేష్‌యాదవ్, మజార్ మొయినుద్దీన్, పాండునాయక్, జూపల్లి శ్రీనివాస్, కుందూరు శ్రీనివాస్‌రెడ్డి, పాంపాటి శ్రీనివాస్, బూడిద విజయ్‌కుమార్, నామని సుధాకర్, కుందూరు శ్యాంసుందర్‌రెడ్డి, సాజిద్, గార్లపాటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత ఐక్య మహాసభ కరపత్రం అవిష్కరణ

హాలియా, (ప్రభాతవార్త. సెప్టెంబర్ 2:
తెలంగాణ దళిత సంక్షేమ సంఘం అధ్వర్యంలో ఈనెల 10వ తేదీన మిర్యాలగూడలో నిర్వహించిప దళిత ఐక్య మహాసభ కరపత్రాన్ని సంఘం జిల్లా అధ్యక్షులు పోలే రవి అవిష్కరించారు. ఈసందర్బంగా మాట్లాడుతూ 77 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో దళిత బహుజనులు ఇంకా ఎంతో వెనుకబడి ఉన్నారని వారందికి ప్రభుత్వాలు రాజ్యాంగపరమైన హక్కులను సంపూర్ణంగా కల్పించాలన్నారు. సమాన విద్య, సమాన వైద్యం అందరికి కల్పించినప్పుడే దళిత బహుజన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు.

## బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

డిండి, సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త



మండలంలోని ప్రతాప్‌నగర్ గ్రామ పంచాయతి నందు రాత్రి కురిసిన భారీ వర్షానికి రాత్లావత్ సొమ్ల తండ్రి సేవ్య అత్యంత నిరుపేద రైతు ఇల్లు,స్లాబ్ కూలిపోయి తృటిలో ప్రాణపాయం తప్పింది. అదేవిధంగా ఇంటి ముందు వున్న ఆటో పూర్తిగా ధ్వంసమైంది. కావున భాధిత కుటుంబానికి నివసించడానికి గూడు లేనందున ప్రభుత్వం వెంటనే స్పందించి వారికి తక్షణ కొంత ఆర్థిక సహాయం చేసి,డబుల్ బెడ్ రూం(ఇల్లు) మంజూరు చేయాలని గ్రామ సర్పంచి,యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జరుపుల లక్ష్మీ తిరుపతి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పరిశీలించిన వారిలో వార్డు సభ్యులు పాట్లావత్ చిన్ని, బిచ్చులు,గ్రామస్తులు వున్నారు.

## దాతలు ముందుకు రావడం అభినందనీయం

కట్టంగూర్, సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త
మండలకేంద్రంలోని అంబేద్కర్‌నగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సెప్టెంబర్ మాసానికి రాగిజావను పాఠశాల నుండి మూడు రోజులు మిగిలిన మూడు రోజులకు అందించేందుకు అంబేద్కర్‌నగర్‌కు చెందిన ఊట్కూరి శంకర్‌మధుబాల దంపతులు ముందుకు వచ్చారు. వారి వివాహ వార్షికోత్సవం సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు రాగిజావను అందించేందుకు ముందుకువచ్చారు. ఈమేరకు శనివారం పాఠశాలను పరిశీలించేందుకు వచ్చిన ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి యర్ర శంకరయ్య, హైస్కూల్ హెచ్ఎం ఆర్.జ్యోతిలు పాఠశాలను సందర్శించి పాఠశాల పనితీరును, విద్యార్థులకు అందజేస్తున్న విద్యను, సౌకర్యాలను వారి అభినందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాయిని ఇందిరాదేవి, ఉపాధ్యాయురాలు స్వరూపారాణి, ఎస్ఎంసి చైర్మన్ మేడి శంకర్, సిఆర్‌పిలు అంబర్ల సత్యనారాయణ, పోగోని రవికుమార్‌గౌడ్, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మాతృమూర్తులకు పాదపూజ

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త)

కనిపించే ప్రత్యక్ష దైవాలు అమ్మా నాన్నలని వాసవి, వనితాక్లబ్‌ల అధ్యక్షులు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలతా కోటేశ్వరరావులు అన్నారు. వాసవి క్లబ్ వ్యవస్థాపకులు దివంగత కె.సి.గుప్తా జయంతి వారోత్సవాల సందర్భంగా శనివారం రెండవరోజు మాతృమూర్తులకు పాదపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనిపించని దైవం కంటే..కనీ పెంచిన తల్లిదండ్రులు మిన్న అని అన్నారు. సమస్త భూమికంటే బరువైంది తల్లి అని, ఆకాశం కన్న ఉన్నతుడు తండ్రి అని అలాంటి వారికి సేవ చేసే వెయ్యి జన్మల పుణ్యఫలం లభిస్తుందన్నారు. ప్రస్తుత కంప్యూటర్ యుగంలో భావి తరాలకు గుర్తుండిపోయేలా వాసవి క్లబ్ ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. పాదపూజ అనంతరం తమ తమ చినారులను, కొడుకులను, కూతుళ్లను తల్లిదండ్రులు మనసారా



దీవించారు. ఈ కార్యక్రమంలో వాసవి వనితాక్లబ్ ప్రధాన కార్యదర్శులు గజ్జల కోటేశ్వరరావు, పొలిశెట్టి సంధ్య, కోశాధికారి ఈగా భాగ్యలక్ష్మి, సభ్యులు ఊటుకూరు నటరాజు, నమిత, ఇమ్మడి వెంకటేశ్వరప్రసాద్, వసంతలక్ష్మి, మాధురి, గజ్జల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలిః ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు

హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 2:



ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు, రాష్ట్ర ఉపాధ్యాక్షులు రవిలు కోరారు. శనివారం ఎస్ఎఫ్ఐ 44వ జిల్లా మహాసభల సందర్భంగా హాలియాలో ర్యాలీ నిర్వహించి బహిరంగ సభను నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించే పాఠ్యాంశాలను అంశాలను తొలగించి మతతత్వం నూరిపోసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ప్రైవేటు విద్యారంగాన్ని ప్రోత్సహిస్తూ పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. పేద విద్యార్థులకు అందాల్సిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని, హాస్టల్‌లో గురుకుల, పాఠశాలలో నాణ్యమైన భోజనం, పౌష్టికాహారం అందించాలని డిమాండ్ చేవారు. రాజకీయాలకతీతంగా విద్యార్థులు బలమైన ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అకారపు నరేస్, ఖమ్మంపాటి శంకర్, లక్ష్మణ్, రేణుక, సైదా, రమేష్, వెంకటేష్, వీరన్న, కమల్, జగన్, శంకర్, తరుణ్, రవి, సంపత్, ఆకాష్, ప్రసన్న, నాగపుష్ప, అనిల్, వినయ్, సాయి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి మహా ధర్నాను జయప్రదం చేయండి : ఐలయ్య యాదవ్

సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త)

బిఆర్ఎస్ పార్టీ సాధారణ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిదని టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ జక్కలి ఐలయ్య యాదవ్ ఆరోపించారు. శనివారం ఆయన నారాయణపురంలో విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అమలుకు నోచుకోని హామీలను ఇచ్చి నేడు ప్రజలను మోసం చేయడం కోసం అనేక కుట్రలు పన్నిందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ ఈ నెల 4న ఇందిరా పార్కు వద్ద టిడిపి ఆధ్వర్యంలో చేపట్టిన మహా ధర్నాకు రైతులు, నిరుద్యోగులు, మహిళలు, మైనార్టీలు, గిరిజనులు, దళితులు అన్ని వర్గాల ప్రజలు తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ధరణి పేరుతో రైతుల భూములతో ప్రభుత్వం చెలగాటమాడుతుందన్నారు. పంటల సాగు కోసం



తీసుకున్న ప్రతి రైతు రుణాలను మాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఏర్పుల సుదర్శన్, అవ్వారి సుబ్బారావు, కొలను వేణుగోపాల్‌రెడ్డి, ముత్యాల విజయ్‌కుమార్, వలిగొండ మాధవ్, బొల్లెపల్లి భగవంతు, నల్లబోతు నర్సింహా తదితరులున్నారు.

## చౌటుప్పల్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే కూసుకుంట్ల

చౌటుప్పల్, సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త)

చౌటుప్పల్ మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడం జరుగుతుందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పట్టణంలో హనుమాన్‌నగర్, పాత ఊరు, ఊర చెరువు, చిన్నకొండూరు రోడ్డు సిసి పనులను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడం కోసం అధిక నిధులు కేటాయించడం జరిగిందన్నారు. నాణ్యతా ప్రమాణాలను పాటించి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, కామిశెట్టి భాస్కర్‌గుప్తా,



కానుగు బాలరాజు, బొడిగె బాలక్రిష్ణగౌడ్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, సుర్కంటి నవీన్‌రెడ్డి, గుండెబోయిన వెంకటేశం, ఊదరి వెంకటేష్ మహాజన్, బీమిడి రాంరెడ్డి, మునుకుంట్ల సత్యనారాయణగౌడ్, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులున్నారు.

## వికలాంగుల సదరం స్లాట్ బుకింగ్ దరఖాస్తులను పెంచాలి

బీబీనగర్, సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త)



వికలాంగుల సదరం సర్టిఫికేట్ల కొరకు దరఖాస్తు చేసుకునే స్లాట్‌లను పెంచాలని టివిహెచ్ఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు కనకబోయిన నాగరాజు, యువజన నాయకుడు గాండ్ల రవిలు డిమాండ్ చేశారు. శనివారం వారు విలేకర్లతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వందలాది మంది వికలాంగులు ప్రతి నెల ఒక్కో మీ సేవా కేంద్రాల చుట్టూ పదుల సంఖ్యలో క్యూ లైన్లల్లో గంటల తరబడి వేచి ఉన్న ఒక్కో మీ సేవా కేంద్రాల్లో కేవలం రెండు, మూడు దరఖాస్తులు మాత్రమే స్లాట్ బుక్ అవుతున్నాయి. దాంతో వికలాంగులు ప్రతి నెలా మీ సేవా కేంద్రాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. వికలాంగుల పక్షాన ప్రభుత్వం పెద్ద మనస్సుతో స్లాట్ బుకింగ్‌లను మరింత ఎక్కువగా పెంచాలని, అలాగే రెన్యూవల్స్ చేసుకునే దరఖాస్తులను కూడా పెంచాలని, దరఖాస్తు దారులకు జిల్లా గ్రామీణాభివృద్ధి కార్యాలయం ద్వారా కేవలం ఒక రోజు ముందు మాత్రమే సమాచారం ఇవ్వడంతో దరఖాస్తు చేసుకునే వికలాంగులు ఇబ్బందులకు గురౌతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

## ఎల్ఓసి చెక్కు అందజేత

సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త)



సంస్థాన్‌నారాయణపురం మండలం సర్వేల్ గ్రామానికి చెందిన వీరమల్ల జంగయ్యకు వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం మంజూరు చేసిన ఎల్ఓసి చెక్కు రూ.2.50 లక్షల చెక్కును శనివారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్, మార్కెట్ డైరెక్టర్ మన్నె ఇంద్రసేనారెడ్డి, నలపరాజు రమేష్, వీరమల్ల జంగయ్య, బాలగోని శ్రీను తదితరులున్నారు.

## పైలాన్ పార్కును మరింత ఆధునీకరిస్తాం : మున్సిపల్ చైర్మన్ రాజు

చౌటుప్పల్, సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త)



చౌటుప్పల్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన పైలాన్ పార్కును మరింత ఆదునీకరించి ప్రజలకు అన్ని హంగులతోతో పార్కును తీర్చిదిద్దడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. శనివారం ఆయన పార్కులో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఆయన సందర్శించి పరిశీలించారు. పార్కు అభివృద్ధి పనులను మరింత వేగవంతవంగా, నాణ్యతా ప్రమాణాలను పాటించి చేపట్టాలన్నారు. కాగా అంతకు ముందు స్థానిక అన్నా మెమోరియల్ పాఠశాలలో ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన శిక్షణా శిబిరాన్ని ఆయన సందర్శించి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, డిఇ విశ్వేశ్వర్‌రావు, కాంట్రాక్టర్ తదితరులున్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

బీబీనగర్, సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త)

దివంగత ముఖ్యమంత్రి డా॥వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలను శనివారం బీబీనగర్‌లో ఘనంగా నిర్వహించారు. గూడూరు టోల్ గేట్ సమీపంలో గల వైఎస్ఆర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పంజాల రామాంజనేయులుగౌడ్, సీనియర్ నాయకులు పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్‌లు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ఆర్ చేసిన సేవలను ప్రస్తుతించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, పంజాల వెంకటేశం, తాళ్ల శ్రీనివాస్‌గౌడ్, సందిగారి బస్వయ్య, చెరుకు అచ్చయ్యగౌడ్, బద్దం వాసుదేవరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రాజేందర్ నాయక్, వెంకటేశం, అంబటి చంద్రయ్య, విఖిల్‌రెడ్డి, శరత్, అఫ్రోజ్, మహేష్, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, వైఎస్ఆర్ అభిమానులు తదితరులున్నారు.

## పురుగుల మందు సేవించి యువకుడు ఆత్మహత్య

సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త)

సంస్థాన్‌నారాయణపురం మండలం మల్లారెడ్డిగూడెంకు చెందిన గొరిగె నరేష్(26) శనివారం పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ రాఘవేందర్ తెలిపారు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడు గత కొంత కాలంగా మానసిక పరిస్థితి బాగులేక తీవ్ర మనస్థాపానికి గురై పురుగుల మందు సేవించాడని, చికిత్స నిమిత్తం చౌటుప్పల్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.

# ముమ్మరంగా రోడ్డు విస్తరణ పనులు



ప్రజలకు తప్పనున్న ట్రాఫిక్ కష్టాలు

రూపు రేఖలు మారనున్న చండూరు మున్సిపాలిటీ

హామీలపై ప్రత్యేక దృష్టి



**చండూరు, 2సెప్టెంబర్, ప్రభాతవార్త :** మునుగోడు ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా చండూరు పురపాలికల్లో 30కోట్లతో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.దీంతో ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తప్పనున్నాయి.పురపాలిక అభివృద్ధిపై స్థానిక శాసన సభ్యుడు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టడంతో పనులు వేగంగా జరుగుతున్నాయి.ఎన్నికలకు ముందే రోడ్డును విస్తరించి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి మున్సిపాలిటీని అందంగా తీర్చిద్దాలనే పట్టుదలతో పనులు చేపడుతున్నారు. దీంతో చండూరు మున్సిపాలిటీ రూపురేఖలు మారనున్నాయి.దానిలో భాగంగా మునుగోడు బైపాస్ రోడ్డులో,పోలీస్ స్టేషన్ సమీపంలో బ్రిడ్జిలు నిర్మించి డ్రైనేజి నిర్మాణ పనులు చేపట్టారు.2018 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలిచినప్పటినుండి నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడింది.కాగా ఉప ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థి గెలవడంతో ప్రజలకు అభివృద్ధిపై తిరిగి ఆశలు చిగురించాయి.దానికి అనుగుణంగా నేడు పురపాలికల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.ప్రధాన రహదారిని విస్తరించి మధ్యలో లైటింగ్ ఏర్పాటు చేయనుండటంతో రాబోయే రోజుల్లో మున్సిపాలిటి రూపు రేఖలు మారనున్నాయని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం నల్లగొండ రోడ్డులోని భారత్ పెట్రోల్ బంకు నుండి బస్టాండ్‌వైపుకు రోడ్డుకు ఇరువైపులా దుకాణాల ముందు ఉన్న అక్రమ నిర్మాణాలను మున్సిపల్ అధికారులు తొలగించారు. అదేవిధంగా రోడ్డు మధ్యనుండి 50ఫీట్లవరకు దుకాణాలను తొలగించాలని దుకాణాల యజమానులకు ఇప్పటికే అధికారులు తెలియజేశారు.

**ప్రజలకు తప్పనున్న ట్రాఫిక్ కష్టాలు:** చండూరు పట్టణం వాణిజ్యపరంగా అభివృద్ధి చెందడంతో నిత్యం చుట్టుపక్కల మండలాలనుండి అనేకమంది ప్రజలు వివిధ పనుల నిమిత్తం ఇక్కడికి వస్తుంటారు. దీంతో అనునిత్యం ఇక్కడ రోడ్డు రద్దీగా ఉండటంతో వాహనదారులు ,ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రస్తుతం రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతుండటంతో త్వరలో ట్రాఫిక్ కష్టాలు తీరుతాయని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఉప ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామిని నెరవేరుస్తామని ,నియోజకవర్గ అభివృద్ధితో పాటు చండూరు మున్సిపాలిటీలో పలు అభివృద్ధి ప్రారంభించామని రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయడానికి కృషి చేస్తున్నామని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

**ప్రభుత్వానికి రుణపడి ఉంటాం:**

**మాజీ ఈవో గోన సత్యనారాయణ**



మున్సిపాలిటీపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పనులు చేపడుతుండటం సంతోషదాయకం. రోడ్డు,డ్రైనేజి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి.

# కళ్యాణలక్ష్మి పేదలకు వరం: ఎమ్మెల్యే రవీంద్రకుమార్



**దేవరకొండ, 2సెప్టెంబర్, ప్రభాతవార్త :** కళ్యాణలక్ష్మి పేదలకు వరం అని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేరేడుగొమ్ము మండలానికి చెందిన 56మందికి రూ.56లక్షల కళ్యాణలక్ష్మి షాదిముబారక్ చెక్కులను చీరలు ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మిని సద్విని యోగం చేసుకోవాలని అన్నారు. మహిళలను ఆదుకొనేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వం పథకాల ద్వారా అత్యధికంగా నియోజకవర్గ ప్రజలు ఎక్కువ లబ్దిపొందుతున్నారని,ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమ పథకాల పితామహుడుఅని అని కొనియాడారు. కళ్యాణలక్ష్మి షాదిముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే సిఎం కెసిఆర్ లక్ష్యం అన్నారు.పేదల సంక్షేమంకోసం అనేక ప్రజా సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి కేతావత్ బాలు , సర్పంచుల ఫోరం అధ్యక్షులు లోకసాని తిరుపతయ్య, రైతుబంధు అధ్యక్షులు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపిపి ముత్యాల సర్వయ్య, జర్పుల లోక్యనాయక్, జటావత్ రవి, రమేష్, వంకునవత్ నాగునాయక్,గంగిడి కొండల్‌రెడ్డి, బొడ్డుపల్లి కృష్ణ,వాడిత్య బాలు,అర్జున్ సింగ్, బలవద్ది రాజ్, కుంభం నరేష్, రమేష్ నాయక్, తహసీల్దార్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తలసానిని కలిసిన యాదవ సంఘం నాయకులు



విజయ ప్రసన్నను అభినందిస్తున్న మంత్రి శ్రీనివాస్ యాదవ్..

**చౌటుప్పల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను జిల్లా అఖిల భారత యాదవ మహాసభ ప్రతినిధులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చౌటుప్పల్‌కు చెందిన నిరుపేద యాదవ కుటుంబానికి చెందిన డా॥ బోయిని విజయ ప్రసన్న వైద్య విద్య పిజి ఫలితాల్లో మొదటి ర్యాంకు సాధించడంతో ఆమెను తీసుకుని యాదవ మహాసభ ప్రతినిధులు మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా డా॥విజయ ప్రసన్నను సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుండెబోయిన అయోధ్య యాదవ్, బోయిని ముత్యాలు తదితరులున్నారు.

## నూతన పోలీస్ కార్యాలయానికి

# సామాగ్రిని త్వరగా తరలించాలి

**సూర్యాపేట కల్చరల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త**

ప్రాథమిక సౌకర్యాలతో అన్ని హంగులతో నిర్మితమై రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చేతుల మీదుగా ప్రారంభమైన నూతన పోలీస్ కార్యాలయం నందు సేవలను ప్రారంభించాలని త్వరగా కొత్త కార్యాలయానికి పాత కార్యాలయం నుండి పోలీస్ సామాగ్రి, కంప్యూటర్లు, ఫైల్స్, టేబుల్స్ అన్నీ శాఖలను తరలించాలని అదనపు ఎస్పీ నాగేశ్వరరావుకు జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ సూచించారు.

ఈ మేరకు నూతన పోలీస్ కార్యాలయ ంలో అన్ని కార్యాలయాల గదులను ఎస్పీ రాజేంద్రప్రసాద్ పరిశీలించి అదనపు ఎస్పీ, డిఎస్పీలతో కమిటీ ఏర్పాటు చేశారు.

కమిటీ సభ్యులు ప్రణాళిక ప్రకారం నూతన కార్యాలయానికి సామాగ్రిని తరలించి త్వరగా ప్రజలకు నూతన కార్యాలయం ద్వారా సేవలను అందించాలని ఆదేశించారు.

## పైప్‌లైన్ లీకేజిని పట్టించుకోని అధికారులు

స్పందించిన యువకులు



నీటి మళ్లింపు చర్యలు తీసుకుంటున్న దృశ్యం

**నడిగూడెం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నడిగూడెం ఎస్‌బిఐ సమీపంలో మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకై వారం రోజులుగా నీరు వృధాగా పోతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రధాన రహదారి పైప్‌లైన్ లీకేజీతో బురదమయంగా మారింది. నీరు నిల్వ ఉండడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. అధికారులు పట్టించుకోక పోవడంతో స్పందించిన స్థానిక యువకుడు ఏపూరి సుధీర్ నీటి మళ్లింపు చర్యలు చేపట్టారు. శనివారం పైప్‌లైన్ లీకేజ్ నీరు ప్రధాన రహదారిపైకి రాకు ండా మరో కాలువ తీసి డ్రైనేజీ కాలువలోకి మళ్లించారు. దీంతో కొంత మేరకు ఇబ్బందులు తొలగాయి. అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమని సుధీర్ అన్నారు. ప్రజల ఇబ్బందులను గమనించి నీటి మళ్లింపు చర్యలు చేపట్టడంతో పలువురు సుధీర్‌ను అభినందించారు.

## జిల్లాలో రూ. 552 కోట్ల రుణమాఫీ



**నల్లగొండ అర్బన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** జిల్లాలోని రైతులకు ఖరీఫ్ కాలానికి సంబంధించిన వ్యవసాయ పెట్టుబడి సహాయం రూ. 5,08,609 కోట్లను పూర్తి స్థాయిలో రైతుల ఖాతాలలో జమ చేసినట్లు రైతుబంధు సమితి సమన్వయకర్త చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శనివారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోఓ ఆయన మాట్లాడుతూ 2018 లోపల రైతులు ఆయా బ్యాంకుల్లో లక్ష రూపాయలలోపు రుణమాఫీ ద్వారా జిల్లాలో రూ. 552 కోట్లు జిల్లాలోని 91,667 మంది రైతులకు లబ్ది చేకూరినట్లు తెలిపారు. 2018 తరువాత రైతులు తమ ఖాతాలను క్లోజ్ చేసిన వారికి కూడా రైతుబంధు తరపాలో వారి ఖాతాలోనే రుణమాఫీ సహాయం అందుతుందని తెలిపారు. 2018లోపు లక్ష రూపాయలు రుణం తీసిన వారికి ఈ పథకం వర్తిస్తుందని పేర్కొన్నారు. రుణమాఫీ విషయంలో ఎక్కడైనా రైతుబంధు ఇబ్బందులకు గురి చేస్తే జిల్లా కలెక్టర్, వ్యవసాయ అధికారి, లీడ్ బ్యాంకు మేనేజర్, జిల్లా రైతుబ ంధు సమితి చైర్మన్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. జిల్లాలో ఎరువుల కొరత లేదని, యూరియా రైతులకు అందుబాటులో ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జి వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్, వ్యవసాయశాఖ అధికారులు నరసింహారెడ్డి, సూపరింటెండెంట్ శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్‌ను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :** శాసనసభ ఎన్నికల్లో భాగంగా ఆలేరు నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి మండలంలోని పల్లెర్లలో శనివారం పోలింగ్ స్టేషన్‌ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఓటు హక్కుకు సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేయాలని మండలంలోని పోలింగ్ స్టేషన్‌లపై పూర్తి సమాచారం అందించాలని కోరారు. ఆయన వెంట తహసీల్దార్ అండాలు, ఆర్ఐ యాదగిరి, సీనియర్ అసిస్టెంట్ పాండు, సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి, బీఎల్‌వో కవిత ఉన్నారు.

## ప్రభుత్వ పథకాలే సబ్బండ వర్గాలకు భరోసా : ఎమ్మెల్యే చిరుమర్తి



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

**రామన్నపేట, సెప్టెంబరు2 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కే.సీ.ఆర్ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలే సబ్బండ వర్గాలకు పూర్తి భరోసానని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య స్పష్టం చేశారు. శనివారం మండల పరిషత్తు అభివృద్ధి కార్యాలయం ఆవరణలో జరిగిన కళ్యాణలక్ష్మీ, శాదీముబారక్, సి.యం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కళ్యాణలక్ష్మీ, శాదీముబారక్ లాంటి పథకాలు పేదింటి ఆడబిడ్డలకు ఒక వరంలాంటిదని, ఇవే కాకుండా మహిళల ఆర్థిక అభివృద్ధి అనేక పథకాలను కే.సీ.ఆర్ ప్రభుత్వం అమలు చేస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 80మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, శాదీము బారక్ చెక్కులను అందజేయగా 33మందికి 9లక్షల రూపాయల సి.యం సహాయనిధి చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.వో జలేంధర్‌రెడ్డి, సింగిల్‌విండో ఛైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, టీఆరెస్ పార్టీ మండల అధ్యక్షులు మందడి ఉదయ్‌రెడ్డి, మార్కెట్ వైస్ ఛైర్మన్ కంభం పాటి శ్రీనివాస్, సర్పంచులు ఎడ్ల మహేంధర్‌రెడ్డి, రేఖ యాదయ్య, అప్పం లక్ష్మీనర్సు, మహేంధర్‌రెడ్డి, ఎం.పి.టి.సిలు వేమవరం సుధీర్‌బాబు, తిమ్మాపురం మహేంధర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు బొక్కా మాధవరెడ్డి, నాయకులు బందెల రాములు, పోశబోయిన మల్లేశం, ఎం.డి ఆమేర్, పోతరాజు సాయికుమార్ పాల్గొన్నారు.

## స్వర్ణకారుల సంఘ భవనాలకు స్థలాలను కేటాయిస్తా, సమస్యలను పరిష్కరిస్తా : ఎమ్మెల్యే పైళ్ల



జిల్లా అధ్యక్షులు బాలా చారి ఆధ్వర్యంలో ఘన సన్మానం

**భువనగిరి ప్రభాతవార్త :** స్వర్ణకారుల సమస్యలను పరిష్కరించి వారు కోరిన విధంగా జిల్లా, పట్టణ స్వర్ణకార సంఘ భవనాలకు స్థలాలను కేటాయించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి హామీ ఇచ్చారు. జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు కొండపర్తి బాలాచారి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన స్వర్ణకారులు శనివారం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి, జిల్లా స్వర్ణకార సంఘం భవనానికి 1000 గజాల స్థలాన్ని, పట్టణ సంఘ భవానికి 500 గజాల స్థలాన్ని కేటాయించాలని, పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు దేవేందర్ చారితో కలిసి జిల్లా అధ్యక్షులు బాలాచారి ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్వర్ణకారులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న స్వర్ణకారులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, వారిని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. కార్పొరేట్ జువెలరీ షాపుల ద్వారా వృత్తిపై ఆధారపడ్డ కుల వృత్తిదారులందరూ పనులు లేక పూట గడవడమే కష్టంగా ఉందని అన్నారు. ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి కేంద్రీకరించి స్వర్ణకార అన్ని రకాలుగా ఆదుకోవాలని బాలాచారి విజ్ఞప్తి చేశారు. జిల్లాలో, పట్టణంలో ఉన్న స్వర్ణకారులు సమావేశాలు కావడానికి ఎటువంటి సంఘ భవనాలు లేక ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో స్థలాలను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్, సంఘ గౌరవ సలహాదారులు సొల్లేటి గోవర్ధన చారి, మార్కెట్ కమిటీ డైరెక్టర్, సంఘ ముఖ్య సలహాదారులు వెల్దురి రఘునాథ్, జిల్లా స్వర్ణకార సంఘ కోశాధికారి తంగేళ్లపల్లి గిరిధరాచారి, రాజేష్,జిల్లా ప్రచార కార్యదర్శి తంగేళ్లపల్లి శ్రీకాంతాచారి, పట్టణ ప్రధాన కార్యదర్శి తంగేళ్లపల్లి శ్రీనివాస్ చారి, మునిగంటి సాయికాంత్, వలబోజు సతీష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## 104 ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి : సిఐటియు





**నల్లగొండటౌన్ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** వైద్య ఆరోగ్యశాఖలో 14 కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో 104 ఉద్యోగులను క్రమబద్దీకరించాలని జిల్లా కలెక్టరేట్ ముందు ఒకరోజు నిరసనదీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ 2008లో జిల్లా సెలక్షన్ కమిటి ద్వారా రూల్ ఆఫ్ రిజర్వేషన్ రోస్టర్ పద్ధతిలో కా ంట్రాక్ట్ ఉద్యోగులుగా ఎంపికై సేవలందిస్తున్న వీరిని వెంటనే క్రమబద్దీకరించాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి ట్రెజరీ ద్వారా నెల నెల వేతనాలు చెల్లించాలని పేర్కొన్నారు. హెల్త్‌కార్డులు ఇవ్వాలని అన్నారు. 104 ఉద్యోగుల క్రమబద్దీకరణ జరిగే వరకు దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు 104 ఉద్యోగులు నిరసన దీక్షలో కూర్చుని సాయంత్రం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించి ఒకరోజు దీక్ష సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ముగించారు. ఈ కార్యక్రమంలో 104 కాంట్రాక్ట్ ఉద్యోగులు శ్రావణ్‌కుమార్, మజీద్, అలీ, శివ, చరణ్, వెంకటయ్య, సునీత, కళ్యాణి, లావణ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి కోమటిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి

**నల్లగొండటౌన్ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి దివంగతనేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతిని శనివారం నల్లగొండ జిల్లా కే ంద్రంలోని భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాం గ్రెస్ ప్రభుత్వ హయంలో ముఖ్యమంత్రిగా వైయస్.రాజశేఖర్‌రెడ్డి పేద ప్రజల సంక్షేమానికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశాడన్నారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించడానికి ఆరోగ్యశ్రీ, 108 అత్యవసర అంబులెన్స్ సర్వీస్, గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందించడానికి 104 వాహనసేవతో పాటు పావలా వడ్డీ, అభయహస్తం, రైతులకు పంట రుణాలు మాఫీ, భూ పంపిణీ, ఇందిరమ్మ ఇల్లు తదితర ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. రాష్ట్రానికి ఆయన చేసిన సేవలను, అమలు చేసిన సంక్షేమ పథకాలతో ప్రజలందరి గుండెలలో వైఎస్ఆర్ చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. సిఎంగా ప్రజలకు ఆయన చేసిన సేవలు





చిరస్మరణీయమన్నారు. వైఎస్సార్ ఆశయాలను సాధించడానికి కా ంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తుల కోటి, గాదరి రవి, మామిడి కార్తీక్, పాదూరి శ్రీనివాసరెడ్డి, జూలకంటి సైదిరెడ్డి, పాదం అనిల్, చింతపల్లి గోపాల్, నాగేశ్వరరావు, గాలి నాగరాజు, బిలాల్ లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

స్వీప్ కార్యక్రమాలు ఎక్కువ చేపట్టాలి

జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ యస్. వెంకట్రావ్



**సూర్యాపేట,సెప్టెంబర్02ప్రభాతవార్త :** జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ యస్. వెంకట్రావ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన ఎన్నికల నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ ఏ. వెంకట్ రెడ్డి తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చిన ఫామ్ 6,7,8 దరఖాస్తులపై విచారణ జరిపి సత్వర చర్యలు చేపట్టాలని సూచించారు. ఎపిక్ కార్డులు జారీ సత్వరమే జరగాలని అలాగే నేరుగా ఓటరుకే అందేలా చూడాలని ఆదేశించారు. జిల్లాలో స్వీప్ కార్యక్రమాలు ఎక్కువగా చేపట్టాలని పేర్కొన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ ల వారీగా బి.యల్.ఏ ల నియామక వివరాలను అందించాలని కోరారు. జిల్లాలో కొత్తగా 33 పోలింగ్ కేంద్రాలు చేపట్టామని అన్నారు. బి.యల్.ఓ ల సవరణ జాబితా రాజకీయ ప్రతినిధులకు ఎన్నికల సిబ్బంది ఈ సందర్భం గా అందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నుండి చకిలం రాజేశ్వర్ రావు, బి.ఆర్.యస్. నుండి సవరాల సత్య నారాయణ, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బి.జే.పి. నుండి అబిద్, యం.ఐ. యం నుండి ఫరీద్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



## డెయిరీ అభివృద్ధికి సహకరించాలి

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



**నల్లగొండటౌన్ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** పాడి రైతులు కల్తీ పాలు లేకుండా నాణ్యమైన పాలు సేకరించి విజయ డెయిరీ పాల కేంద్రాలకు పంపాలని, నల్లగొండ నియోజకవర్గంలో విజయ డెయిరీ అభివృద్ధికి సహకరించాలని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం విజయ డెయిరీ, ఎస్‌బిఐ బ్యాంక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యా ంప్ కార్యాలయంలో రైతులకు ముద్ర లోన్‌పై జరిగిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ప్రతి రైతు ము ద్ర లోన్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాలే కాక కోళ్ల పెంపకం, కూరగాయలు పండించడం వలన రైతులు రాబడి పెంపొంది అభివృద్ధి చెందుతారని అన్నారు. ప్రతి గ్రామం నుండి 50 యూనిట్ల చొప్పున ప్రతి గ్రామంలో 100 పాడి పశువుల చొప్పున 500 యూనిట్లు, 10వేల పాడిపశువులు ఇప్పించాలని లక్ష్యం నిర్దేశించారు. విజయ డెయిరీ రా ష్ట్ర ఛైర్మన్ సోమ భరత్‌కుమార్ మాట్లాడుతూ పాడి రైతులు పశువుల కొనుగోలు కోసం ముద్రలోన్లు ఇప్పించడం జరుగుతుందని, పాడి పరిశ్రమను పెంపొందించుకొని అభివృద్ధి చెందాలన్నారు. నల్లగొండ జిల్లాను పాడి పరిశ్రమలో అగ్రగామిగా నిలబెట్టడం కోసం ముద్ర లోన్లు ప్రత్యేకంగా మొదలు పెట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రవణ్‌కుమార్, డెయిరీ జనరల్ మేనేజర్ మల్లయ్య, మున్సిపల్ ఛైర్మన్ మందడి సైదిరెడ్డి, ఎస్‌బిఐ ఛీఫ్ మేనేజర్ సుధాకర్‌రెడ్డి, మండల పార్టీ ప్రెసిడెంట్స్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల పశువైద్యాధికారులు, గోపాలమిత్రలు, అన్ని మండలాల పాడి రైతులు, డెయిరీ సిబ్బంది పాల్గొన్నారు.


# ఎప్పుడు అవకాశం వచ్చినా ఎమ్మెల్యేగా పోటీ చేస్తా



త్రిపురారం,2సెప్టెంబర్,ప్రభాతవార్త:

మనవ సేవేమాధవ సేవ లక్ష్యంగా సమాజానికి తాను చేస్తున్న సేవలు మరింత విస్తరించేందుకు ఎప్పుడు అవకాశం వచ్చినా ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని, మీ అందరి ఆధరాభిమానాలతో నన్ను గెలిపించాలని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. మండలంలోని బాబుసాయిపేట గ్రామంలో శనివారం జరిగిన పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా మన సాగర్, మంచి సాగర్ మనందరి సాగర్‌గా అన్ని రంగఆదల్లో అభివృద్ధి పరచడమే ధ్యేయంగా మీరందరూ నాకు బాసటగా నిలవాలని అన్నారు. ఫౌండేషన్ సేవలు నియోజకవర్గంలోని వృధ్ధులు, వికలాంగులు,ఆపన్నులు, అభాగ్యులకు చేరువ చేసేందుకు ఫౌండేషన్ సభ్యులు అందిస్తున్న సహకారం మరువలేనిదని అన్నారు.ప్రజలందరూ సోదరభావంతో మెలిగి భక్తి భావం పెంపొందించుకోవాలన్నారు. అందులో భాగంగా గ్రామంలోని శ్రీ మువ్వా వేణుగోపాల, శివ హనుమాన్ దేవాలయానికి 50వేల 116 రూపాయలు,యాదవుల ఆరాధ్యదైవమైన గంగదేవమ్మ గుడి నిర్మాణానికి 50వేల 116రూపాయలు,కోలాటబృందానికి 20వేల116 రూపాయల విరాళాలను అందజేశారు. అంతకుముందు ఆయనకు కోలాటాలు, నృత్యాలు, బాణాసంచా, డప్పు వాయిద్యాలతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి(సాగర్) వైస్ ఎంపిపి దిలీప్‌రెడ్డి, నాయకులు మార్తి భారత్ రెడ్డి,మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అనుముల అనంతరెడ్డి,శ్యాంసుందర్‌రెడ్డి,గ్రామస్తులు గంగుల శ్రీనివాస్, రామారావు, చిన్న మట్టయ్య, బొడ్డు సాయిలు, యాదయ్య, గొల్ల అజయ్‌వర్మ,ఫౌండేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం



త్రిపురారం,2సెప్టెంబర్,ప్రభాతవార్త:

ముఖ్యమంత్రిగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రాష్ట్రానికి అందించిన సేవలు చిరస్మరణీయం అని వైఎస్సార్ సిపి సాగర్ నియోజకవర్గ నాయకులు షేక్ బురాన్ అన్నారు.డాక్టర్ వైఎస్సార్ 14వ వర్ధంతి సందర్భంగా మండలంలోని బెజ్జికల్ గ్రామంలో శనివారం ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం,అభివృద్ధి కొరకు ఆయన ప్రవేశపెట్టిన పలు పథకాలు ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచాయన్నారు.వైఎస్సార్ అందించిన ప్రజారంజక పాలనలో లబ్దిపొందిన ప్రతి ఒక్కరి హృదయంలో ఆయన చిరస్థాయిగా నిలిచారన్నారు. ప్రస్తుత పాలకులు సైతం ఆయన పథకాలే కొనసాగించడం వైఎస్సార్ దార్శనికతకు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అలుగుబెల్లి రామయ్య, జానిమియా, శ్రీను,ప్రసాద్, గంగాధర్, సైదులు,ఎల్లయ్య,తదితరులు ఉన్నారు.

## విధి నిర్వహణలో ప్రభుత్వ ఉద్యోగులను అడ్డుకుంటే కఠిన చర్యలు

### -ఫారెస్ట్ బీట్ అధికారిపై దాడి చేసి నిందితుల అరెస్ట్: రిమాండ్



మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

మిర్యాలగూడ మంలం కాల్వపల్లి వద్ద అటవీశాఖ బీట్ అఫీసర్ చింతల ప్రవీణ్‌రెడ్డిపై దాడి చేసిన నిందితులను శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు మిర్యాలగూడ డిఎస్‌పి కె.వెంకటగిరి తెలిపారు. మిర్యాలగూడ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ కాల్వపల్లిలో ఇటుకబట్టీలు నిర్వహించే గుంజ సుబ్బారావు అతని భామ్మర్ధి మన్నెం అమర్‌నాధ్, ట్రాక్టర్ డ్రైవర్ భూక్యా వీరభద్రలతో కలిసి శుక్రవారం తన సొంత ట్రాక్టర్‌తో మట్టిని అక్రమంగా తరలించేందుకు ఎలాంటి అనుమతులు లేకుండానే కాల్వపల్లి శివారులోని కంపార్ట్మెంట్ 32 అటవీ భూముల్లోకి ప్రవేశించారని, గమనించిన ఫారెస్ట్ బీట్ అఫీసర్ చింతల ప్రవీణ్‌రెడ్డి వారిని అడ్డుకోవడంతో సదరు నిందితులు ప్రవీణ్‌రెడ్డిపై నాలా దుర్బాషలాడుతూ కర్రతో దాడి చేయడంతో చేతులకు గాయాలైనట్లు తెలిపారు. ప్రవీణ్‌రెడ్డి ఫిర్యాదు మేరకు నిందితులపై ఐపిసి సెక్షన్ 332,324,504,505,189,105, రెడ్‌విత్ 34,20అఫ్ తెలంగాణ పారెస్ట్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. అదే విధంగా సుబ్బారావుపై రౌడీషీట్ నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం డిఎస్‌పి మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల, సామాన్యులపై ఎవరైనా దౌర్జన్యాలకు పాల్పడినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. హోటళ్లు, షాపింగ్‌మాల్స్, సినిమా థియేటర్లు వద్ద తప్పని సరిగా సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. అయన వెంట రూరల్ ఎస్ఐ నర్సింహులు ఉన్నారు.

## స్టడీ మేటిరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### -ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ సిద్ధార్థ



మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలోని గ్రంధాలయంలో టెట్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ స్టడీ మేటీరియల్ పంపిణీ చేశారు. శనివారం స్థానిక గ్రంధాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధ్యాపకుల నియామకాల కోసం ఏర్పాటు చేసిన టెట్ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి గ్రంధాలయంలో లభించే పుస్తకాలతో పాటు తాను అందించే స్టడీ మేటీరియల్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం ఉద్యోగాలు కోసం పోటీ పరీక్షల్లో పాల్గొనేందుకు ప్రతి రోజు హాజరై పరీక్షల్లో విజయం సాధించేందుకు పోటిపడుతున్న విద్యార్థిని విద్యార్థులు ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ సిద్ధార్థను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీయన్లు సిహెచ్ ఎల్‌ఎన్‌రెడ్డి, కుమ్మరికుంట సుధాకర్, బాల సత్యనారాయణ, ఎన్‌బిఆర్ ఫౌండేషనన సభ్యులు సిరసనగుండ్ల శ్రీకాంత్, శ్రావణ్‌రెడ్డి, వినోద్‌నాయక్, నాగరాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు: పంతం కృష్ణ



ఆలేరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:

ప్రజలు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని యాదాద్రి భువనగిరి జిల్లా రవాణాశాఖ మెంబర్, జిల్లా బీఆర్ఎస్ యువజన నాయకులు పంతం కృష్ణ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి ఆలేరు ఎమ్మెల్యేగా మూడవ సారి అవకాశం కల్పించి టికెట్ కేటాయించిన సీఎం కేసీఆర్‌కి ధన్యవాదములు, గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి లక్ష ఓట్ల మెజారిటీతో గెలుస్తుందని అన్నారు. దేశంలో బీఆర్ఎస్ అతి పెద్ద పార్టీగా అవతరిస్తుందని అన్నారు.

## మహిళలకు ఉపాధి కల్పించడమే లక్ష్యం: బొజ్జ సంధ్యారెడ్డి

ఆలేరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:



మహిళలు ఆర్థికంగా స్వతంత్రంగా ఉపాది కల్పించడమే లక్ష్యమని ది మదర్ ఫౌండర్ చైర్మన్ బొజ్జ సంధ్యారెడ్డి అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో కొల్లూరు గ్రామంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఉచిత కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఆర్థికంగా ఎదగాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ 30 వేల మంది మహిళలు కుట్లు, అల్లికలు, బ్యూటిషన్, ప్యాబ్రిక్ పెయింటింగ్, టైలరింగ్, మగ్గం మరియు 20,000 మంది మహిళలకు స్వచ్ఛంద సంస్థ ద్వారా కుట్టు మిషన్లు అందజేసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. సమాజంలో అణగారిన బడుగు బలహీనమైన మహిళలకు సామాజిక న్యాయంతో పాటు ప్రేమానురాగాలు, ఆర్థిక హోదా కల్పించడమే మా లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు గ్రామ సర్పంచ్ కోటగిరి జయమ్మ, కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అద్యక్షులు నీలం పద్మ, కౌన్సిలర్ చింతలపాణి సునీత శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే కూడుదల నగేష్, పట్టణ అద్యక్షులు ఎంఏ ఏజాజ్, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సబ్యులు ఎగ్గిడి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు

ఆలేరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:



మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు పురస్కరించుకొని శనివారం స్థానిక ఇందిరా కాంగ్రెస్ భవనంలో టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓ ఇంచార్జి సత్యరెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే జెడ్‌పీటీసీ ఫ్లోర్ లీడర్, కూడుదల నగేష్, పట్టణ అద్యక్షులు ఎంఏ ఏజాజ్, మండల అద్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు, రాజు, సింగిల్ విండో డైరెక్టర్ సాగర్‌రెడ్డి, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెల శ్రీకాంత్, యూత్ అధ్యక్షులు కలకుంట్ల లోకేష్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలి: బంటు వెంకటేశ్వర్లు



మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

బిసి,ఎస్‌సి,ఎస్‌టి,మైనార్టీ విద్యార్థుల ఫీజు రీయంబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని టిడిపి జాతీయ క్రమశిక్షణ కమిటి సభ్యులు, మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జి బంటు వెంకటేశ్వర్లు కోరారు. శనివారం తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ మిర్యాలగూడ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మచ్చ సైదులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్‌సి,ఎస్‌టి, బిసి, మైనార్టీ విద్యార్థి విద్యార్థులకు స్కాలర్‌షిప్ ఫీజు రీయంబర్స్‌మెంట్ రూ.5కోట్ల రూపాయల బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. 13వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలని, రాష్ట్రంలో నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్, నసీరొద్దీన్‌బాబా, నూకపంగ కాశయ్య, చావాల వెంకటేశ్వర్లు, రాంరెడ్డి, రమేష్‌నాయక్, శోభన్‌బాబు, రవి, రాజేష్, కోటేష్, రాంబాబు పాల్గొన్నారు.

# ఓటరు నమోదు శాతం ఎక్కువ జరగాలి



సూర్యాపేట,సెప్టెంబర్02ప్రభాతవార్త ;

జిల్లాలో ఓటర్ నమోదు శాతం ఎక్కువ జరగాలని ఆదిశగా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ యస్. వెంకట్రావ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం రోజున స్థానికస్పెషల్ సమ్మరీ రివిజన్లో భాగంగా కృష్ణా కాలనీ లో పోలింగ్ కేంద్రం 66 ను పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో శనివారం , ఆదివారం 2,3 తేదీలలో ఓటర్ల నమోదు కోసం ప్రత్యేక ప్రచార కార్యక్రమము నిర్వహిస్తున్నామని అర్హులైన ప్రతి ఒక్కరు ఓటటు ను నమోదు చేసుకోవాలని సూచించారు. అందరు బూత్ స్థాయి అధికారులు వారి వారి పోలింగ్ కేంద్రాల్లో ఉండి ఓటరు నమోదు కోసం మార్పులు చేర్పుల కోసం దరఖాస్తులు స్వీకరించాలని,బిఎల్ఓ లపై పర్యవేక్షణ కొరకు సూపర్వైజర్లను నియమించడం జరిగిందని తెలిపారు. పి.యస్. 66 పోలింగ్ కేంద్రంలో వచ్చిన దరఖాస్తులు ఫామ్ 6 ద్వారా 18 , అలాగే ఫామ్ 8 ద్వారా 40 దరఖాస్తులను పరిశీలించారు. అన్ని పి.యస్. లలో ఉన్న సిబ్బంది బి.యల్.ఓ యాప్ లపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ప్రత్యేక ప్రచార కార్యక్రమం లో భాగంగా అడిషనల్ కలెక్టర్లు , ఆర్డీవోలు, తాసిల్దార్లు బూత్ స్థాయిలో పర్యటించడం జరుగుతుందని కలెక్టర్ ఈ సందర్బంగా తెలిపారు. ఇప్పటికే నాలుగు నియోజక వర్గాలలో రెండు వాహనాల చొప్పున ఎన్నికల నిబంధనల మేరకు ఓటర్ చైతన్యం కోసం ప్రచారం చేయడం జరుగుతుందని తెలిపారు.కొత్తగా 18, 19 ఏళ్ళు నిండిన యువకులను నమోదు చేయడంలో . బీఎల్వోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారని అన్నారు. ఎవరైనా చనిపోయిన ఓటర్లు ఉంటే వారి వివరాలు డబల్ ఓటర్ల వివరాలు కూడా నమోదు చేస్తారని ఆ తర్వాత వీటిని తొలగించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ వీర బ్రహ్మ చారి, ఆణలినీ సుధాకర్ రెడ్డి, తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, బి.యల్.ఓ సూపర్ వైజర్ బి. లింగయ్య, నరేందర్, బి.యల్.ఓ రెహన తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి



సూర్యాపేట,సెప్టెంబర్02ప్రభాతవార్త ;

క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గండూరి కృపాకర్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ ఆవరణంలో ఏర్పాటు చేసినటువంటి చదరంగం క్రీడల పోటీలను శనివారం ఆయన ప్రారంభించి పబ్లిక్ క్లబ్ ఆవరణంలో క్రీడాకారులతో చదరంగం ఆటోలో పాల్గొని క్రీడలను ఆడి ఆస్వాదించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర చెస్ అసోసియేషన్ సెలక్షన్స్ సూర్యాపేట జిల్లా కేంద్రంగా సెప్టెంబర్ 2 ,3 తేదీల్లో చెస్ క్రీడా ఆటలు కొనసాగుతాయని ఈ క్రీడల్లో అండర్ 19 బాయ్స్ అండ్ గర్ల్స్ చెస్ పోటీల్లో పాల్గొంటారని ఈ ఆటల్లో విజేతలు నిలిచిన వారిని అహ్మదాబాద్ లో జరిగే రాష్ట్ర నేషనల్ గేమ్స్ పంపిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి సహాయ సహకారంతో జిల్లా కేంద్రంలో ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలోని ప్రతి వార్డు ప్రజలు క్రీడల్లో అవగాహన పెంపొందించుకోవాలని ప్రతి వార్డుల్లో కబడ్డీ కోకో వాలీబాల్ క్రీడలు నిర్వహించి క్రీడల్లో గెలుపొందిన వారికి ప్రతి ఒక్కరికి బహుమతి ప్రధానోత్సవం చేసినటువంటి వ్యక్తి మంత్రి జగదీశ్ రెడ్డి క్రీడాకారులకు ఎంతో ప్రాధాన్యత వస్తున్నా వ్యక్తి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చెస్ అసోసియేషన్ కార్యదర్శి ఎల్ సతీష్ కుమార్, క్రీడల నిర్వాహకులు సంజయ్, వెంకట మురళి, లింగారెడ్డి, కార్యవర్గ సభ్యులు సాయికుమార్, జానయ్య, కుక్కడపు సాలయ్య బిక్షం, కొప్పు సందీప్ కళ్యాణ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను నెరవేరుస్తాం



భువనగిరి, ప్రభాతవార్త ::

దివంగత డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని వైఎస్సార్‌సీపీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శివరాజ్‌గౌడ్ మాట్లాడుతూ .. రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టినటువంటి సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఎంతో మేలు చేశాయని, ఉచిత విద్యుత్ ఫీజు రియంబర్స్మెంట్ ఇందిరమ్మ ఇండ్లు ఆరోగ్యశ్రీ ఎన్నో సంక్షేమ పథకాలను బడుగు బలహీన వర్గాలకు అందించి వాళ్ళ గుండెల్లో నిలిచిపోయారని, కానీ నేటి ప్రభుత్వాలు వారి స్వలాభం కోసం పథకాలను తీసుకువచ్చి ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. బూటకపు హామీలతో ఎన్నికలలో అధికారమే లక్ష్యంగా అమలు గాని హామీలను ఇస్తూ ప్రజలను మభ్యపెడుతూ అధికారంలోకి వస్తున్నారని, రానున్న రోజుల్లో ఇట్టి ప్రభుత్వాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్లుక వెంకటేశం మాట్లాడుతూ .. స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలకు నెరవేరుస్తామని, వారి పరిపాలనలో ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని, అన్ని సామాజిక వర్గాల ప్రజలకు లబ్ధి చేకూర్చాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వల్లందాసు ఆదినారాయణ, పిట్టల బాలరాజ్, కోట మహేందర్, మహేష్‌నాయక్, విఠల్ వెంకటేష్, నానం కృష్ణ, చుక్క స్వామి, పిట్టల రజిత, గులాం రసూల్, చిన్నం శ్రీను, పిట్టల వెంకటేశం, శెట్టి యాదగిరి, బాలరాజు, ఏడు మేకల మహేష్, ఉమ్లా నాయక్, రేగు శ్రీశైలం, పిన్నం శ్రీశైలం, గణేష్, సురేష్‌నాయక్,పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత: కరస్పాండెంట్ నర్సిరెడ్డి

మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణం హౌసింగ్‌బోర్డులో గల చైతన్య ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో శనివారం నిర్వహించిన నర్సరీ నుండి రెండో తరగతి వరకు గ్రీన్‌డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులందరూ అకుపచ్చని దుస్తులు ధరించి అకుపచ్చని వివిధ రకాల కూరగాయాలు, పండ్లు తీసుకొని పాఠశాలకు హాజరై అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రెడబోతు నర్సిరెడ్డి, ప్రిన్సిపాల్ జయంతిలు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని, మొక్కలను నాటాలని, పచ్చదనంపై పిల్లలకు వివరించారు. పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టడానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. భారతదేశం పచ్చని పంటలతో ఎప్పుడు విరజిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు కళ్యాణి, సృజన, జ్యోతి, స్వర్ణలత, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి: అర్డీఓ చెన్నయ్య

మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార



ఎన్నికల కమిషన్ అదేశాల మేరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటర్ నమోదు క్యాంపులను శనివారం మిర్యాలగూడ అర్డీఓ చెన్నయ్య సందర్శించి ఓటర్ నమోదు తీరును పరిశీలించారు. పట్టణంలోని పోలింగ్ బూత్‌లు 79,80, బకాల్‌వాడ ఉన్నత పాఠశాలలో గల పోలింగ్ బూత్‌లు 86,88,89,90ను సందర్శించారు. పోలింగ్ బూత్ 93లో బిఎల్‌ఓకు కిట్ అర్డీఓ అందజేశారు. ఓటర్ జాబితా సంక్షిప్త సవరణలో భాగంగా ఓటర్ నమోదు సవరణ లోపు శని, అదివారాల్లో ప్రత్యేక క్యాంపులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 1 అక్టోబర్ 2023 నాటికి 18 ఏళ్ల నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. అయన వెంట అర్డీఓ కార్యాలయ డిప్యూటీ తహశీల్దార్ హాజీ ఉన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఎల్ఐసి ఏజెంట్లకు సన్మానం

భువనగిరి ప్రభాతవార్త:



నేషనల్ ఎల్ఐసీ డే సందర్భంగా ఎల్ఐసి ఏజెంట్లకు రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి శాఖ ఆధ్వర్యంలో ఎల్ఐసి ఏజెంట్లకు స్థానిక ఎస్‌వి హోటల్‌లో సన్మానించారు. సీనియర్ ఏజెంట్ బొక్క రాంబాయి, ఎదులూరు మల్లేశం, కారకాల సుదర్శన్, అన్నం వీరారెడ్డి, గోగులత్ వెంకన్న, పలుగుల ఆగేశ్వరరావు ఉన్నారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు పడమటి జగన్మోహన్‌రెడ్డి, కార్యదర్శి పలుగుల ఆగేశ్వరరావు, క్యాబినెట్ మెంబర్లు యంపాల బుచ్చిరెడ్డి, గడ్డం జ్ఞాన ప్రకాశ్‌రెడ్డి, శెట్టి బాలయ్య యాదవ్, కరిపె నర్సింగ్‌రావు, అసిస్టెంట్ గవర్నర్ నిమ్మయ్య, మాజీ అధ్యక్షులు మంచికంటి వెంకటేశం, మాజీ కార్యదర్శి కిషన్ జి, సీనియర్ రోటీరియన్ మోహన్‌రెడ్డి, కృష్ణమాచారి, మాజీ కోశాధికారి బాగా హరి కృష్ణ, రోటీరియర్లు పాల్గొన్నారు.




# త్వరలో యాదాద్రి యాదవసత్రం నిర్మాణ పనులు ప్రారంభం

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**

అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బద్దుల బాబురావు యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మణ్‌యాదవ్ యాదగిరిగుట్టలో యాదాద్రి యాదవ సత్రం నిర్మాణం కోసం 2 ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేశారని, దీంతో రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు త్వరలోనే నిర్మాణ పనులు జరుగుతాయని అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు చుక్కల సత్యంయాదవ్ తెలిపారు. శనివారం గుట్టలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ .. యాదవుల అభివృద్ధి కోసం దేశంలో వందల సంవత్సరాల నుండి పనిచేస్తున్న పెద్ద సంస్థ అఖిల భారత యాదవ మహాసభ అన్నారు. యాదాద్రి జిల్లాలో అన్ని మండల కమిటీలు నూతనంగా నిర్మించేందుకు సమావేశాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ఈ నెల 6న గుట్టలో నిర్వహించే యాదవ మహాసభ మండల కమిటీ సమావేశానికి గ్రామాల నుండి యాదవ సోదరులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా వర్కింగ్



ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్యయాదవ్, విద్యావంతుల వేదిక నాయకులు కొత్తపల్లి ఆనంద్‌యాదవ్, పెరబోయిన నర్సింహులు, యాదవ సంఘం నాయకులు ముక్కర్ల సతీష్‌యాదవ్, బండ అనిల్‌యాదవ్, ముక్కార్ల రాజశేఖర్‌యాదవ్, బండ ప్రేమ్‌యాదవ్, వల్లాల నరసింహాయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ 14వ వర్ధంతి సందర్భంగా ఘననివాళి

**భువనగిరి, ప్రభాతవార్త :**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి కార్యక్రమాన్ని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూరవేంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కిసాన్‌నగర్‌లోని వై.ఎస్.ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్, భువనగిరి నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దొనకొండ రాములు, సేవాదళ్ జిల్లా చైర్మన్ పిల్ల బాలరాజ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎం.డీ.మజాహర్, ఎం.డీ.తాహెర్, పసుపులేటి సంతోష్, కౌన్సిలర్లు గంగాభవాని, వడిచర్ల కృష్ణ, కైరం కొండ వెంకటేష్, నజీమా సలావుద్దీన్, నాయకులు యాట నాగరాజు, పోకల యాదగిరి, సయ్యద్ ముల్తానిషా, గ్యాస్ చిన్న, ఎం.డీ.నజీర్, పార్వతి మల్లేష్, పసుపులేటి సంతోష్, బండారు రాజు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

**-పట్టణ కాంగ్రెస్ కమిటీ ఓబీసీ విభాగం ఆధ్వర్యంలో**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి కార్యక్రమాన్ని పట్టణ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం అధ్యక్షులు కాల్య నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హైద్రాబాద్ చౌరస్తా వద్ద వై.ఎస్.ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పంజాల



రామాంజనేయులుగౌడ్, పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్‌లతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని వైఎస్సార్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దొనకొండ రాములు, గోదా శ్రీనివాస్‌గౌడ్, ఎలిమినేటి కృష్ణారెడ్డి, పొట్టోళ్ళ శ్యాంగౌడ్, కౌన్సిలర్లు, ఈరపాక నరసింహ, కోళ్ళ గంగాధర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, యువజన కాంగ్రెస్ నాయకులు పుట్ట గిరీష్‌కుమార్‌గౌడ్, ముత్యాల మనోజ్, జువ్వగాని శ్రీధర్‌గౌడ్, బింగి నరేష్, ఎం.డీ. అమానతుల్లా, చల్లగురువుల రఘుబాబు, బెంద బాలరాజు, భువనగిరి వెంకటరమణ, సాల్వేరు ఉపేందర్, నాయకులు పులిగిల్ల బాలయ్య, ఉడుత కార్తీక్, గ్యాస్, చిన్న, సిరికొండ శివకుమార్, నాకోటి రాములు తదితరులు పాల్గొన్నారు.

## తరుణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**




తరుణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని, ఇందులో భాగంగానే శనివారం మండలంలోని పల్లెల గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని చదువుకున్న మెరిట్ విద్యార్థులకు మెమెంటోలు అందజేసి ప్రోత్సహించారు. ప్రతి సంవత్సరం విద్యాభివృద్ధి కోసం తమ వంతు సేవలు అందిస్తున్నామని తెలిపారు. పేద విద్యార్థులకు ప్రతి సంవత్సరం 5 మంది విద్యార్థులకు డిగ్రీ వరకు చదివేందుకు తాము ఆర్థిక సహాయం అందజేస్తామని అన్నారు. ఈ సందర్భంగా స్కూల్లో చదివిన 5 మంది మెరిట్ విద్యార్థులకు అందజేసి ప్రోత్సహించారు. అనంతరం విద్యా కమిటీ ఆధ్వర్యంలో గుర్రం నరసింహులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తరుణ్ ఫౌండేషన్ సభ్యులు వర్ధమాన సినీ హీరో సందీప్ అశ్వ, ఎంపీటీసీ సోలిపు మల్లారెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ వస్తువుల స్వామి, ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి, ఉపాధ్యాయులు వెంకట నరసయ్య, కొమురెల్లి భాస్కర్‌రెడ్డి, వెంకటేష్ రవీందర్, విజయ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ ఇండ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి రూ.6లక్షలు ఇవ్వాలి

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:**



కోటి ఆశలతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణంకై రూ.6లక్షలు ఇవ్వాలని ప్రగతిశీల యువజన సంఘం పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల శివ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోచంపల్లి పట్టణంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పగడాల శివ మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉచిత పథకాల పేరుతో ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తుందని అన్నారు. అధికారంలోకి వచ్చిన తొమ్మిదేండ్ల కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా కొత్త హామీలను ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి పట్టణ నాయకులు టి.సూరిబాబు, పి.సతీష్, టి.యాదగిరి, పి.జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఘననివాళి

**వలిగొండ, ప్రభాతవార్త :**



దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని శనివారం కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ .. వైఎస్సార్ పాలనలోనే పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు, మౌళిక వసతులు కల్పించిన గొప్ప నాయకుడని, రైతులకు ఉచిత విద్యుత్, జలయజ్ఞం, ఫీజురియాంబర్స్‌మెంట్, రూ.2లకు కిలోబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ, 104,108 సర్వీసు సేవలు ప్రారంభించి సేవలందించిన మహానీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, జడ్పీటీసీ వాకిటి పద్మఅనంతరెడ్డి, పలుసం సతీష్, పబ్బు శ్రీను, గుండు ధానయ్య, బత్తిని నాగేష్, సైదులు, పర్వతం నర్సింహ, ఎదురుగట్ల నర్సింహ, కళ్ళెం సాయిలు, రాములు, గుండాల సాయి, కుందారపు శివ, నల్ల నర్సిరెడ్డి, పంజాల రమేష్, గొగికార్ మోలు, వై.ఎస్.అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:**




పోచంపల్లి మండలం కనుముక్కుల గ్రామంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసన కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సీపీఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు, నిత్యవసర సరుకుల ధరలు ఆకాశంలో, ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఎదురుచూపులు ఉపాధి పథకానికి కేటాయింపులు కుదించడంతో కూలీల బ్రతుకులు ఆగమాగం, మహిళల బతుకుల చిద్రం కులమత ఘర్షణలు తాండవిస్తున్నది, దేశంలో బీజేపీ ప్రభుత్వం సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో మధు, జంగయ్య, పండు, రంగారెడ్డి, జంగారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, బిక్షపతి, బుచ్చిరెడ్డి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మహిళా సాధికారతపై అవగాహన

**మోత్కూరు, ప్రభాతవార్త :**



మోత్కూరు ప్రాజెక్టు అంగన్‌కేంద్రం -1లో శనివారం గర్భిణీ, బాలింత స్త్రీలకు మహిళా సాధికారతపై మరియు పౌష్టికాహారం గురించి అత్యవసర సమయంలో అవసరం అయ్యే హెల్ప్‌లైన్ నెంబర్లు పోషన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ మంగమ్మ, మహిళా సాధికారత నికిత, భార్గవి, మనీషా, అంగన్‌వాడీ టీచర్ సునీత, తల్లులు, అత్తలు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మాతృమూర్తులకు పాదపూజ

*నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త*

కనిపించే ప్రత్యక్ష దైవాలు అమ్మా నాన్నలని వాసవి, వనితాక్లబ్‌ల అధ్యక్షులు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలతా కోటేశ్వరరావులు అన్నారు. వాసవి క్లబ్ వ్యవస్థాపకులు దివంగత కె.సి.గుప్తా జయంతి వారోత్సవాల సందర్భంగా శనివారం రెండవరోజు మాతృమూర్తులకు పాదపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనిపించని దైవం కంటే..కనీ పెంచిన తల్లిదండ్రులు మిన్న అని అన్నారు. సమస్త భూమికంటే బరువైంది తల్లి అని, ఆకాశం కన్న ఉన న్నతుడు తండ్రి అని అలాంటి వారికి సేవ చేస్తే వెయి య్య జన్మల పుణ్యఫలం లభిస్తుందన్నారు. ప్రస్తుత కంపూ ్యటర్ యుగంలో భావి తరాలకు గుర్తుండిపోయేలా వాసవి క్లబ్ ఈ కార్య క్రమం చేపట్టిందన్నారు. పాదపూజ అనంతరం తమ తమ చినా న్నరులను, కొడుకులను, కూతుళ్లను తల్లిదండ్రులు మనసారా దీవించారు. ఈ కార్య క్రమంలో వాసవి వనితాక్ల బ్ ప్రధాన కార్యదర్శులు



గజ్జల కోటేశ్వరరావు, పొలిశెట్టి సంధ్య, కోశాధికారి ఈగా బాగ్యలక్ష్మి, సభ్యులు ఊటుకూరు నటరాజు, నమిత, ఇమ్మడి వెంకటేశ్వర్లప్రసాద్, వసంతలక్ష్మి, మాధురి, గజ్జల లక్ష్మణ్ తదితరులు పాల్గొనా న్నరు.

# వివోఏల వేతనం పెంపు పట్ల సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

*నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త*

రాష్ట్రవ్యాప్తంగా ఉన న్న ఐకెపి వివోఏల వేతనాలు పెంపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం నేరేడుచర్లలోని ప్రధాన కూడలి వద్ద బిఆర్ఎస్ నేతలతో కసి సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాపోలు నర్సయ్య, మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మార్కెట్ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అరిబండి సురేష్‌బాబు, చిల్లేపల్లి సహకార సంఘం చైర్మన్ అనంత శ్రీనివాసగౌడ్, బిఆర్ఎస్ నాయకులు ఆకుల జగతయ్యగౌడ్, ఏపిఎం నాగేందర్, సిసిలు



జైత్రం సైదులు, శానం రామయ్య, అన్ని గ్రామాల వివోఏలు పాల్గొనా న్నరు.

# లోక్ అదాలత్‌లో రాజీ ద్వారా ఇరుపక్షాలకు విజయం

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త*

కక్షిదారులకు తమ కేసులను లోక్ అదాలత్‌లో రాజీ చేసుకోవడం ద్వారా ఇరు పక్షాలు విజయం సాధించినట్లు అవుతుందని, గెలుపు ఓటములు అనే ప్రశ్న ఉత్పన్నం కాదని మండల నా ్యయసేవా సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్ తెలిపారు. శనివారం స్థానిక కోర్టు హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసులను రాజీ చేసుకోవడం ద్వారా ఇరు పక్షాల మధ్య కక్షపూరిత వాతావరణం తొలగిపోయి స్నేహసంబంధాలు బలపడతాయన్నారు. లోక్ అదాలత్‌లో జారీ కాబడిన అవార్డుపై అప్పీలు చేసుకునే అవకాశమే లేదన్నారు. అలాగే కోర్టుకు చెల్లించిన కోర్టు ఫీజులు కూడా తిరిగి కక్షిదారులకు చెల్లిస్తామన్నారు. అనంతరం జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ గత లోక్ అదాలత్‌లో 500 కేసులు రాజీకాగా రూ.20లక్షలు జరిమానా రూపంలో కక్షిదారులు చెల్ ్లంచారని, ఈనెల 9న జరగబోయే మెగా లోక్ అదాలత్‌లో ఇప్పటికే 517 కేసులు రాజీ అయ్యాయని రూ.11 లక్షలు జరిమానా రూపంలో కక్షిదారులు చెల్లించారని అట్టి 517 కేసుల్లో 500 కేసులు డ్రంక్ అండ్‌డ్రైవ్ కేసులేనని చెప్పారు. మొత్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్‌కేసులు 2వేల వరకు కోర్టులో పెండింగ్‌లో ఉన్నాయని వాటిని కూడా త ్వరలో పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు, న్యాయశాఖ సిబ్బంది శ్యాంకుమార్, సుశీల, తాటి విజయభాస్కర్‌రెడ్డి, సోహైల్, సైదానాయక్, రేణుకయ్య, నాగరాజు, హలీం తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు బిఆర్ఎస్ నాయకులకే అని ఎమ్మెల్యే చెప్పడం సిగ్గుచేటు

*నాగారం 02 ప్రభాతవార్త*

దళిత బంధు పథకం బిఆర్ఎస్ పార్టీ నాయకులకే అని స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ బాహాటంగానే చెప్పడం సిగ్గుచేటని బహుజన సమాజ్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాంబాబు అన్నారు. శనివారం బహుజన సమాజ్ పార్టీ నాగారం మండల అధ్యక్షులు ఈదుల యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ నాగారం మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు రెండవ విడత దళిత బంధు మరియు బిసి బంధులు ఎమ్మెల్యే గాదరి కిషోర్ మరియు నాగారం మండల పార్టీ అధ్యక్షులు చెప్పిన వరకే తమ పార్టీ నాయకులకు ఇవ్వడం జరుగుతుందని ప్రజలు వాపోతున్నారు. ఎమ్మెల్యేలకు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు దళిత బంధుతో సంబంధం లేదని ఇది ప్రభుత్వ పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇవ్వాలని కోర్టు నుండి తీర్పు రావడం జరిగింది. ఎమ్మెల్యే చెప్పిన వారికే ఎస్సీ కార్పొరేషన్ నిధులు, కాంట్రాక్టులు, దళిత బంధు, బిసి బంధు, గృహలక్ష్మి పథకాల పేరుతో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ చుట్టూ మరియు బిఆర్ఎస్ మండల అధ్యక్షుల ఇండ్ల చుట్టూ సామాన్య ప్రజలను తిప్పుకుంటూ వాళ్లను ప్రలోభ పెట్టి పార్టీలో చేర్చుకుంటున్నారు. బిసి బంధు గాని దళిత బంధు గాని పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి నిరుపేద కుటుంబాలకు అందేవిధంగా ప్రభుత్వ పథకం అమలు జరగాలని బహుజన సమాజ్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని యెడల నాగారం మండల కేంద్రంలో రిలే దీక్షలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్ బ్రహ్మయ్యకు, ఎంపిడిఓ శోభారాణిలకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ మండల కార్యదర్శులు అందే బాలరాజు, తాండోజు వెంకన్న, శేఖర్, ఎలేందర్, సైదులు, నాగరాజు, యాకోబు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

*నాగారం 02 ప్రభాతవార్త*

నూతన ఓటు హక్కు నమోదు కొరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యాంపెయిన్‌ను శనివారం సూర్యాపేట అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నాగారం మండల కేంద్రం మరియు వర్ధమానుకోట బూత్‌లను తనిఖీ చేసి మాట్లాడుతూ యువతకు ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించి ఓటు హక్కు నమోదును వంద శాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ అవకాశాన్ని నూతనంగా ఓటు హక్కు నమోదు చేసుకునే యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట పాఠశాల ప్రదానోపాధ్యాయులు పల్స వెంకన్న, బూత్ లెవల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సిఎం కెసిఆర్‌కు పాలాభిషేకం

*తిరుమలగిరి 02 ప్రభాతవార్త*

ఐకెపి వివోఏల వేతనం పెంచి జీవో విడుదల చేసినందుకు మండలంలోని విఓఏలు సిఎం కెసిఆర్, మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ చిత్రపటాలకు శనివారం పాలాభిషుకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత, వైస్ ఎంపిపి బొడ్డు సుజాత, మండల సమాఖ్య అధ్యక్షురాలు మంజుల, ఏపిఎం సైదయ్య, సిసిలు విజయలక్ష్మి, యాదగిరి, విఓఏల సంఘం మండల అధ్యక్షులు మల్లేష్, కార్యదర్శి సంధ్య, విఓఏలు సరస్వతి, లాలు, రవిందర్, సులోచన, మాధవి, కవిత తదితరులు పాల్గొన్నారు.




# మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

*పెన్‌పహాడ్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త*



ప్రధానమంత్రి నరేంద్రమోడీ గ్యాస్ రేట్లను 200 రూపాయలు తగ్గించడం అభినందనీయమని బీజేపీ మండల కార్యదర్శి తాళ్లపల్లి మధు, మండల నాయకులు రంగినేని విజయ్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు లింగాల గ్రామంలో గ్యాస్ ధరలు తగ్గించి మహిళలకు చేయూతను అందించేందుకు గాను కార్యకర్తలతో కలిసి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ప్రజలు నరేంద్ర మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని నరేంద్ర మోడీ ప్రధాని అయిన తర్వాతనే ఎన్నో నిధులు కేటాయించడంతో గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాపర్తి వెంకన్న, వెంకటేష్, హరికృష్ణ, వీరయ్య, మామిడి శ్రీనివాస్, రామానుజం, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెంటమ్మ మృతి సీపీఎం పార్టీకి తీరనిలోటు: బెల్లంకొండ వెంకటేశ్వర్లు

*ఆత్మకూర్‌ఎస్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:*

మండలంలోని తుమ్మలపెన్‌పహాడ్ గ్రామానికి చెందిన సీపీఎం పార్టీ సీనియర్ నాయకురాలు మాజీ వార్డు మెంబర్ కోట పెంటమ్మ మృతి చెందింది. ఆమె భౌతికకాయంపై పార్టీ జెండాను సీపీఎం మండల కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు కప్పినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెంటమ్మ మృతి సీపీఎం పార్టీకి తీరనిలోటని అన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి తండా చంద్రయ్య, సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు బెల్లంకొండ మాణిక్య, కానుగు దుర్గయ్య, మారపాక సైదులు, ఐలయ్య, మాజీ ఎంపీటీసీ పిడమర్తి నర్సయ్య, బండారు నాగయ్య, పొట్ట పెంజర వీరయ్య, బిక్షం, ఎరగాని లింగయ్య, దేవరకొండ బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి

*మోతె, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:*



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతిని మండల పరిధిలోని విభలాపురం గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి రాష్ట్రంలో రాజశేఖర్‌రెడ్డి రాష్ట్ర ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఈ సందర్భంగా ఆనయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మైనంపాటి కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వీరస్వామి, మొక్క పుల్లయ్య, మొక్క వీరస్వామి, అంజయ్యగౌడ్, నిమ్మల శ్రీను, వెంకటేశ్వర్లు, వీరబాబు, వెంకన్న, సాయన్న, లక్ష్మణ్, రాంబాబు, ఉపేందర్, శ్రీనివాస్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలి

*తుంగతుర్తి 02 ప్రభాతవార్త*



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో జరిగే పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల తహసీల్దార్లు, పోలీస్ అధికారులతో ఎన్నికల నిర్వహణపై తీసుకోవాల్సిన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని గత ఎన్నికలతో పోల్చుకుంటే ఇప్పుడు జరిగే ఎన్నికల్లో ఓటర్లు అత్యధికంగా ఉన్నారని పోలింగ్ కేంద్రాల్లో ఏలాంటి హింసాత్మక శాంతి భద్రతలకు భంగం కలగకుండా గట్టి బందోబస్తు ప్రణాళికను రూపొందించాలని సూచించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవికుమార్, వివిధ మండలాల తహసీల్దార్లు యాదగిరిరెడ్డి, రమణరెడ్డి, అమిన్‌సింగ్, బ్రహ్మయ్య, శ్రీనివాస్, రాంప్రసాద్, పాల్‌సింగ్, శేషగిరిరావు, శ్రీనివాస్, సిఐలు శివశంకర్, బ్రహ్మమురారి, ఎస్ఐలు ప్రవీణ్, రవిందర్, నరేష్, ముత్తయ్య, ప్రసాద్, సతీష్, డిప్యూటీ తహసీల్దార్ హరిచంద్రప్రసాద్‌తో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి

*తిరుమలగిరి 02 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతిని తెలంగాణ చౌరస్తాలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్ మాట్లాడుతూ పేదల జీవితాల్లో 108, ఫీజు రియంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ వంటి పథకాలతో వెలుగులు నింపిన ధీరుడు వైఎస్సార్ అని అన్నారు. వ్యవసాయాన్ని పండుగ చేసి అన్నదాతల మోముపై చిరునవ్వులు విరబూయించిన మహానీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మెన్ హఫీజ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జమ్మిలాల్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, మండల ఎస్టీ సెల్ చైర్మెన్ ప్రేమ్‌ప్రసాద్, కౌన్సిలర్ భాస్కర్, సర్పంచ్ రామోజీ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లయ్య, గ్రామశాఖ అధ్యక్షులు నాయిని కృష్ణ, లింగయ్య, అశోక్, భీమనాయక్, కాంగ్రెస్ నాయకులు రాములునాయక్, రాజునాయక్, శేఖర్‌రెడ్డి, సోమ్లా నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు రాకేష్, జితేందర్, రాజశేఖర్, శ్రీను నాయక్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొత్తపల్లి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాదంతోనే ముందడుగు : కృష్ణవేణి ఫౌండేషన్ చైర్‌పర్సన్ కృష్ణవేణి

*నూతనకల్ 02 ప్రభాతవార్త*

తుంగతుర్తి నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతోనే రాజకీయంగా ముందడుగు వేస్తున్నానని కృష్ణవేణి ఫౌండేషన్ చైర్మెన్ ఎస్.కృష్ణవేణి అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ స్థానిక సమస్యలు పరిష్కారం కావాలన్న అభివృద్ధి శరవేగంగా జరగాలన్న యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నా స్థానికురాలుగా ఈ ప్రాంత బిడ్డకు అవకాశం కల్పిస్తే అందరికి న్యాయం జరుగుతుందని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నియోజకవర్గంలో వీర వనిత మల్లు స్వరాజ్యంకు అవకాశం వచ్చిందని తర్వాత ఇప్పటి వరకు మహిళా ప్రాతినిధ్యం లేదని తనకు అవకాశం ఇవ్వాలని కోరుతూ ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేశానని తెలిపారు. నియోజకవర్గంలో సామాజిక సమీకరణాల దృష్ట్యా తుంగతుర్తి నియోజకవర్గ మాదిగలు తమ వర్గానికి సీటు కేటాయించాలని కోరుతున్నారన్నారు. ప్రజా ఉద్యమాల ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజా సేవలో ఉన్న తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. పేద బడుగు బలహీన వర్గాలకు అధికార ఫలాలు అందించేందుకు కృషి చేస్తానని ప్రజల ఆశీర్వాదం కోరుతున్నామని తెలిపారు. తప్పకుండా వచ్చే ఎన్నికల్లో విజయం కాంగ్రెస్‌దేనని అన్నారు.



## మెగా డిఎస్సీ నోటీఫికేషన్ వెంటనే విడుదల చేయాలి

*నూతనకల్ 02 ప్రభాతవార్త*

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 25 వేల టీచర్ పోస్టులకు మెగా డిఎస్సీ నోటీఫికేషన్ వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆ సంఘం జిల్లా, మండల కమిటీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్ర మంలో పాల్గొని మాట్లాడుతూ మెగా డిఎస్సీలో ప్రమోషన్ల ఖాళీలను చూపించాలని, ఆర్ట్ మరియు



క్రాఫ్ట్ ఖాళీలను వెంటనే ప్రకటించాలని ప్రభుత్వ విద్యా వ్యవస్థను ప్రైవేటుకు ధీటుగా బలోపేతం చేయాలని, స్టూడెంట్ రేషియో కాకుండా సబ్జెక్టుల రేషియో ప్రకారం ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డుపల్లి అంజయ్య, కాంగ్రెస్ నాయకులు రాజబహదూర్‌రెడ్డి, మహేష్, మధు, ఎన్ఎస్‌యుఐ నాయకులు ప్రవీణ్, అశోక్, మురళి యాదవ్, అల్లి, అజయ్, రాకేష్, సందీప్, శ్రావణ్‌గౌడ్, శ్రీకాంత్, విజయ్, రాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపల్ సస్పెన్షన్

*తుంగతుర్తి 02 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపల్ దుర్గభవానిని గురుకులాల అధికారులు విధుల నుండి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు వెలువరించారు. ప్రిన్సిపాల్ విధుల పట్ల నిర్లక్ష్యం వహించడంతో పాటు విద్యార్థులకు అవసరమైన టాయిలెట్స్, విద్యుత్, మంచినీరుతో పాటు మౌలిక వసతులు కల్పించడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించారని తెలిపారు. ప్రిన్సిపాల్‌పై గతంలో అనేక ఆరోపణలు రావడంతో జూలై 26న గురుకులాల అసిస్టెంట్ సెక్రటరీ వెంకటేశం పాఠశాలకు వచ్చి విచారణ జరిపారు. దీంతో ఆమెను విధుల నుండి తొలగిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర ధరలు తగ్గించాలి

*నాగారం 02 ప్రభాతవార్త*

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర ధరలు తగ్గించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కడియం కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రోజురోజుకి నిత్యావసర ధరలు పెరగడం వలన నిరుపేదలు కొనలేకపోతున్నారని రోజు కూలీ చేస్తూ జీవనం సాగించే వారి పరిస్థితులు దుర్భరంగా మారాయని అన్నారు. ఈ నెల 4వ తేది నుండి 7వ తేది వరకు నిత్యావసర ధరలు తగ్గించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేయనున్నట్లు తెలిపారు. మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి భిక్షం, మహేందర్, పద్మ, స్వరూప, అంజయ్య, యాదమ్మ, పిచ్చయ్య, మల్లయ్య, వెంకన్న, మారయ్య తదితరులు పాల్గొన్నారు.




## మత్స్యకారుల అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే

*ఆలేరు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:*



మత్స్యకారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ పరిధిలో ప్రతి శనివారం జరిగే ప్రజా దర్బార్‌లో మత్స్యశాఖ ద్వారా నూతన ఏర్పాటు చేయబడిన మత్స్యపారిశ్రామిక సహకార సంఘాల సర్టిఫికేట్‌లు వంగపల్లి, బండ కొత్తపల్లి, సాయిగూడె గ్రామాలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కుల వృత్తులను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని కొనియాడారు. రాష్ట్రంలో విస్తరించిన నీలి విప్లవం చెరువులను అని, కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అద్యక్షులు కొలుపుల హరినాథ్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అద్యక్షులు పుట్ట మల్లేష్, డైరెక్టర్ పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, బింగి గణేష్, ఎండి ఫయాజ్, ఎస్కే మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్ల కోసం దరఖాస్తు ఆహ్వానం

*పెన్‌పహాడ్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని అనాజిపురం ఆదర్శపాఠశాలలో 2023/24వ విద్యాసంవత్సరానికి గాను ఇంటర్ మొదటి సంవత్సరం ఆంగ్ల మాధ్యమంలో మిగిలి ఉన్న ఖాళీలకు దరఖాస్తుల కోసం తేది పొడిగించడం జరిగినదని పాఠశాల ప్రిన్సిపల్ గుంజ ప్రమీల తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆమె మాట్లాడుతూ చివరి తేది: 16/09/2023 వరకు ఉంటుందని పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు పాఠశాల కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగలరని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## చికిత్స పొందుతున్న వ్యక్తికి ఆర్థికసాయం



*శాలిగౌరారం 02 ప్రభాతవార్త*

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన శాలిగౌరారం మండలం పావురాలగూడెం గ్రామానికి చెందిన కడారి సందీప్ నల్గొండలోని ఇకాన్ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి హాస్పటల్‌ను సందర్శించి చికిత్స పొందుతున్న సందీప్‌ను కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.50 వేల ఆర్థికసాయం అందజేసి హాస్పటల్ యజమాన్యంతో సందీప్ ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని కిరణ్‌కుమార్‌రెడ్డి కోరారు.

# వివోఏల వేతనం పెంపు పట్ల సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

*నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త*

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐకెపి వివోఏల వేతనాలు పెంపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం నేరేడుచర్లలోని ప్రధాన కూడలి వద్ద బిఆర్ఎస్ నేతలతో కలిసి సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాపోలు నర్సయ్య, మున్సిపల్ చైర్మన్ చందమళ్ల యబాబు, మార్కెట్ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అరిబండి సురేష్‌బాబు, చిల్లేపల్లి సహకార సంఘం చైర్మన్ అనంత శ్రీనివాసగౌడ్, బిఆర్ఎస్ నాయకులు ఆకుల జగతయ్యగౌడ్, ఏపిఎం నాగేందర్, సిసిలు



జైత్రం సైదులు, శానం రామయ్య, అన్ని గ్రామాల వివోఏలు పాల్గొనా న్నరు.




# లోక్ అదాలత్‌లో రాజీ ద్వారా ఇరుపక్షాలకు విజయం

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త*

కక్షిదారులకు తమ కేసులను లోక్ అదాలత్‌లో రాజీ చేసుకోవడం ద్వారా ఇరు పక్షాలు విజయం సాధించినట్లు అవుతుందని, గెలుపు ఓటములు అనే ప్రశ్న ఉత్పన్నం కాదని మండల నా ్యయసేవా సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్ తెలిపారు. శనివారం స్థానిక కోర్టు హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసులను రాజీ చేసుకోవడం ద్వారా ఇరు పక్షాల మధ్య కక్షపూరిత వాతావరణం తొలగిపోయి స్నేహసంబంధాలు బలపడతాయన్నారు. లోక్ అదాలత్‌లో జారీ కాబడిన అవార్డుపై అప్పీలు చేసుకునే అవకాశమే లేదన్నారు. అలాగే కోర్టుకు చెల్లించిన కోర్టు ఫీజులు కూడా తిరిగి కక్షిదారులకు చెల్లిస్తామన్నారు. అనంతరం జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ గత లోక్ అదాలత్‌లో 500 కేసులు రాజీకాగా రూ.20లక్షలు జరిమానా రూపంలో కక్షిదారులు చెల్ల్లించారని, ఈనెల 9న జరగబోయే మెగా లోక్ అదాలత్‌లో ఇప్పటికే 517 కేసులు రాజీ అయ్యాయని రూ.11 లక్షలు జరిమానా రూపంలో కక్షిదారులు చెల్లించారని అట్టి 517 కేసుల్లో 500 కేసులు డ్రంక్ అండ్‌డ్రైవ్ కేసులేనని చెప్పారు. మొత్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్‌కేసులు 2వేల వరకు కోర్టులో పెండింగ్‌లో ఉన్నాయని వాటిని కూడా త ్వరలో పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు, న్యాయశాఖ సిబ్బంది శ్యాంకుమార్, సుశీల, తాటి విజయభాస్కర్‌రెడ్డి, సోహైల్, సైదానాయక్, రేణుకయ్య, నాగరాజు, హలీం తదితరులు పాల్గొన్నారు.

# సంఘమిత్ర స్టోర్ రామకృష్ణ గుండెపోటుతో మృతి

*నాగార్జునసాగర్, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త:*

నాగార్జునసాగర్ పైలాన్ సంఘమిత్ర స్టోర్‌లో పనిచేసే రామకృష్ణ శనివారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మృతిపట్ల స్థానిక నాయకులు, రేషన్ డీలర్లు, ఆయన సన్నిహితులు సంతాపం తెలిపారు. గత మూడు దశాబ్దాలుగా సాగర్ పైలాన్ హిల్ కాలనీ, రైట్ బ్యాంక్‌లలో పనిచేయడంతో ఇక్కడి స్థానిక ప్రజలకు ఎంతో సన్నిహితంగా ఉండేవాడు. పైలాన్ కాలనీ సంఘమిత్ర ఎక్కువ కాలం పనిచేయడంతో ఇక్కడి ప్రజలతో ఆయనకి మంచి అనుబంధం ఉంది. ప్రతిరోజు అందరినీ పలకరిస్తూ మాట్లాడేవాడు ఆయన చనిపోయాడని వార్త తెలియగానే ఇక్కడ ప్రజలు బాధను వ్యక్తపరిచారు. నాగార్జున సాగర్ 143 జర్నలిస్టు సంఘం నాయకులు ఆయన కుటుంబానికి సానుభూతితో సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ నాయకులు మల్లికార్జున,శ్యామ్ మాట్లాడుతూ ప్రతినిత్యం అందిరితో ఆప్యాయంగా నవ్వుతూ మాట్లాడే స్టోర్ రామకృష్ణ మృతిచెందడం ఎంతో బాధాకరణమని అన్నారు.



# విఓఏల వేతన పెంపుపై ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాబిషేకం

గంగాధర ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో విఓఏలుగా పనిచేస్తున్న మహిలలకు గౌరవ వేతనం పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసిన ముఖ్యమంత్రి చంద్రశేఖర్రావు చిత్రపటానికి శనివారం గంగాధర మండల కేంద్రంలో పాలాబిషేకం చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ కు మహిళా సంఘాలు రుణపడి ఉన్నామని తెలిపారు. కాగా ఇదివరకు 3000 రూపాయలు ఇస్తున్న వేతనం పెంపుదలతో 8 వేలకు చేరనందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ పవన్‌కుమార్, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# గుమ్లాపూర్ శ్రీ వెంకటేశ్వర ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోనిగుమ్లాపూర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయ అభివృద్ధికి చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ ప్రత్యేక చొరువతో పదిలక్షల రూపాయల నిధులు మంజూరు అయినట్లు సర్పంచ్ అప్పిడి సౌజన్య శ్యాంసుందర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు తిరుమల తిరుపతి దేవస్థానం వారిని ఎమ్మెల్యే కోరగా పది లక్షల రూపాయలు మంజూరు చేశారు. మరికొద్ది రోజుల్లో అనుమతులు లభిస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మండల అనిల్, వెల్మ మలతి రఘుపతిరెడ్డి, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ బీసవేణి రాజశేఖర్ గౌడ్, సంకరి మోహన్, సందవేని తిరుపతి, కనుకం శ్రీనివాస్, దాసరి వెంకటేష్, రెవుల వెంకటస్వామి, కొలపూరిఅజయ్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీవెంకటేశ్వరుని పల్లకీ సేవలు

*మేళ్ళచెరువు సెప్టెంబర్ 2 ప్రభాతవార్త*

స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ శనివారం సందర్భంగా పల్లకీ సేవలు, విష్ణుసహస్రనామపారాయణములు, పంచామృత అభిషేకములు,హారతులు, భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పెగడపల్లిలో వైఎస్ఆర్ వర్ధంతి

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రాములుగౌడ్ మాట్లాడుతూ వైఎస్ఆర్ ఉమ్మడి రాష్ట్రంలో చేసిన సేవలను స్మరించుకొన్నారు. ఆరోగ్య శ్రీ, 108, 104, రైతు రుణమాఫీ, ఇంధిరమ్మ ఇండ్లు, ప్రాజెక్టుల నిర్మాణంతో ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచిన నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, ఉపాధ్యక్షులు తడగొండ రాజు, ప్రధాన కార్యదర్శి గోగూరి సతీష్ రెడ్డి, సింగల్‌విండో డైరెక్టర్ తోట మల్లేశం, జిల్లా యూత్ కార్యదర్శి జీలా రాకేష్, నాయకులు తడగొండ తిరుపతి, కొండ రామగౌడ్, నేరేళ్ల రాజేశం,కట్ల విష్ణు, గుర్రం శంకర్ గౌడ్, రాచకొండ లక్ష్మన్, నంది మహేంధర్, శంశీ, శంకర్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# వివాహానికి ఆర్థిక చేయూత

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని కాట్నపల్లి అనుబంధ గ్రామము మల్లన్నపల్లి గ్రామములో ఒక యువతి వివాహానికి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మెన్ ఏనుగు రవీందర్ రెడ్డి ఆర్థిక చేయూతనుఅందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈమేరకు భక్తు వజ్రమ్మ నారాయణ కూతురి వివాహానికి ఐదువేల రూపాయల నగదును అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌వై నియోజకవర్గ ఉపాధ్యాక్షులు భక్తు విజయ్‌కుమార్, నాయకులు బండారి రవి తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

**టిపిసిసి అధికార ప్రతినిధి కాంగ్రెస్‌పార్టీ**

**చొప్పదండి నియోజకవర్గ అద్యక్షులు మేడిపల్లి సత్యం**

గంగాధర ప్రభాతవార్త:



గంగాధర మండల కేంద్రంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ పేరుతో టిపిసిసి అధికార ప్రతినిధి కాంగ్రెస్ చొప్పదండి నియోజక వర్గ అద్యక్షులు మేడిపల్లి సత్యం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. మహిలు మంగళహారతులతో సత్యంకు సుస్వాగతం పలికారు. బొట్టుపెట్టి, మంగళహరతి ఇచ్చి ఆశీర్వదించారు. చొప్పదండి నియోజక వర్గ ప్రజలు ఎందరినో ఆశీర్వదించి గెలిపించారని, తనకు అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని హమీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలోనే అభివృద్ధి సాద్యమని కాంగ్రెస్ పార్టీ ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ గడప గడపకు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు పురమల్ల మనోహర్, బూర్గు గంగన్న, దూలం వీరేశం, తాళ్ల శ్రీనివాస్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, సుద్దాల రాజశేఖర్ రెడ్డి, ఒడ్నాల యుగ్నేష్, గంగాధర సుదర్శన్, ముచ్చ శంకరయ్య, తాళ్ల లక్ష్మణ్,తాళ్ల అంజయ్య, మహేష్, మల్లేశం, సయ్యద్ హుస్సెన్, నాగేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదు క్యాంపెయిన్‌ను పరిశీలించిన కలెక్టర్ ఆర్.వి.కర్ణన్





**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటర్ నమోదు క్యాంపెయిన్‌ను జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ పరిశీలించారు. శనివారం నల్లగొండ నియోజకవర్గ కేంద్రంలో నల్లగొండ పట్టణంలో జిల్లా పశు సంవర్ధకశాఖ కార్యాలయ సముదాయంలోని పోలింగ్ స్టేషన్లు 83,84,85 లను, మిర్యాలగూడ రోడ్‌లో గల ఆదిత్య పాఠశాలలో ఏర్పాటు చేసిన 170 పోలింగ్ స్టేషన్‌ను జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ తనిఖీ చేశారు. 18 సంవత్సరాలు నిండిన అర్హులందరిని ఓటరుగా నమోదు చేయాలని బిఎల్ఓలకు సూచించారు. సెప్టెంబర్ 2,3వ తేదీలలో నిర్వహిస్తున్న ప్రత్యేక క్యాంపెయిన్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అక్టోబర్ 1 2023 నాటికి18 సంవత్సరాలు నిండబోయే వారందరూ ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ప్రత్యేక ఓటర్ క్యాంపెయిన్‌లో బిఎల్ఓలు అందుబాటులో ఉంటారు కాబట్టి నూతన ఓటరు నమోదు ఫారం 6, తొలగింపు కొరకు ఫారం7, సవరణలకు కొరకు ఫారం 8 ద్వారా అర్హులందరూ సంబంధిత పోలింగ్ స్టేషన్ బిఎల్ఓను సంప్రదించి దరఖాస్తును చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈకార్యక్రమంలో ఆర్‌డిఓ ఎస్.రవి, తహశీల్దార్ పి.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో వేగం పెంచాలి



**ప్రభాతవార్త, సూర్యాపేట :** జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరవేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరుపై జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్లు ప్రియాంక, వెంకట్‌రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత తప్పకుండా పాటించాలని జిల్లా అధికారులకు సూచించారు. పశుసంవర్ధకశాఖ ద్వారా జిల్లాలో 3200 మంది లబ్ధిదారులు వాటా కట్టినందున ఇప్పటికే 480 యూనిట్లు లబ్ధిదారులకు అందించామని త్వరలో మరో విడత లబ్ధిదారులకు 700 యూనిట్లు అందించాలని సూచించారు. మైనార్టీ శాఖ ద్వారా అల్ప సంఖ్యాక వర్గాల ఆర్థిక సహాయం కింద నూరు శాతం సబ్సిడీతో లక్ష రూపాయలు అందించడ ంలో భాగంగా ఇప్పటికే కోదాడలో 41, సూర్యాపేటలో 45 మందికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. బిసి సంక్షేమ శాఖ ద్వారా చేతి, కుల వృత్తుల వారికి ఇప్పటికే కోదాడలో 300, హుజూర్‌నగర్‌లో 300 మందికి నూరు శాతం సబ్సిడీతో లక్ష రూపాయల చొప్పున అందజేసినట్లు తెలిపారు. గృహలక్ష్మి పథకం కింద జిల్లాలో 62120 ధరఖాస్తులు అందగా 48404 లబ్దిదారులకు ప్రభుత్వ నిబంధనల మేరకు విడతల వారీగా త్వరలో నిధులు చెల్లించనున్నట్లు పేరొ ్కన్నారు. జిల్లాలో అర్హులైన గిరిజనులకు త్వరలో ఆర్‌వోఎఫ్ఆర్ కింద పట్టాలు అందించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడా కూడా ప్రోటోకాల్‌లో ఇబ్బంది కలగకుండా నిబంధనల మేరకు చర్యలు చేపట్టాలని ఆర్‌డివోలను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా పలు కార్యక్రమాలు నిర్వహించేందుకు మరి కొంత మంది జిల్లా అధికారులను నోడల్ అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటరు నమోదు ఏర్పాటు ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్



**తుర్కపల్లి ప్రభాతవార్త :** ఓటరు నమోదు కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి కోరారు. శనివారం ఆయన తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 66, 67 పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ప్రత్యేక ఓటరు నమోదు నిర్వహణ తీరుతెన్నులను, ఓటరు జాబితాలను, రిజిస్టర్లను తనిఖీ చేసి, ఓటర్ల నమోదు, మార్పులు చేర్పుల వివరాలను, ఇప్పటి వరకు ఎంత మంది కొత్త ఓటర్లు నమోదు చేసుకున్నది, ఫారమ్ -6, 8 ఎన్ని వచ్చాయని ప రి శీ లిం చా ర ు. తొలగించిన లిస్ట్ మళ్లీ ఒకసారి పరిశీలించాలని, ఎవరైనా మరణించిన వారు ఉంటే వారి కుటుంబ సభ్యులతో డెత్ సర్టిఫికెట్ తీసుకొని ఫామ్ 7 ద్వారా దరఖాస్తు తీసుకోవాలని, రిమార్కులు వివరంగా రాసి తొలగింపు కోసం చర్యలు తీసుకోవాలని, అలాగే కొత్త ఓటర్లు మిస్ కాకుండా చూడాలని తెలిపారు. ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాల గురించి విస్తృత ప్రచారం నిర్వహించాని సూచించారు. బూతు లెవల్ అధికారులు ఓటర్ లిస్ట్ చదివి వినిపించాలని, తద్వారా డబుల్ ఓటర్లు, డెత్ ఓటర్లను తొలగించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఇల్లిల్లు సందర్శించి ఓటర్ జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. శనివారం, ఆదివారం ఓటరు నమోదుకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రత్యేక శిబిరాల రోజులలో జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో బూత్ స్థాయి అధికాఉలు ఓటరు జాబితాతో అందుబాటులో ఉంటారని, కొత్తగా ఓటరు నమోదుకు ఫారం 6, సవరణలు, మార్పులు, చేర్పులకు ఫారం 8, తొలగింపుకు ఫారం 7ను వినియోగించుకోవాలని, ఆయా ఫారాలు అన్ని పోలింగ్ కేంద్రాలలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రత్యేక ఓటరు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని, ఓటరు జాబితాలో తమ పేరు ఉన్నది, లేనిది, ఏవేని తప్పులు ఉన్నాయా అన్నది చెక్ చేసుకోవాలని, అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని, ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి తహసిల్దార్ దేశ్యా, ఆర్ఐ రఘురామ్, బూత్ లెవల్ అధికారులు మమత, సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఇన్నోవేషన్ కార్యక్రమాల ద్వారా పిల్లలలో మేదో శక్తి పెరుగుతుంది: కలెక్టర్



**సూర్యాపేట,సెప్టెంబర్02 :** ఇన్నోవేషన్ కార్యక్రమాల ద్వారా పిల్లలలో మేదో శక్తి పెరుగుతుందని జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావు అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రదర్శించిన ఈ ఇన్నో వేషన్ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సి.హెచ్.ప్రియాంక తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లల్లో సృజనాత్మకత తో పాటు మేదో శక్తి పెరుగుతుందని అన్నారు. సూర్యాపేట జిల్లా విద్యా విభాగం ఆధ్వర్యంలోజిల్లా 23 మండలాల నుండి మండలానికి ఒకటి చొప్పున ఇన్నోవేషన్ ప్రాజెక్టులు ప్రదర్శించినారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఇన్నోవేటర్ ని కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించడమే కాకుండా 23 ఇన్నోవేషన్స్ నుండి పది ఇన్నోవేషన్ ని సెలెక్ట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రియాంక ఎంటర్ప్రైజెస్ హైదరాబాద్ వారు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి




బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

**హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 2 ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధంలాంటిదని 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులందరు తప్పనిసరిగా ఓటు హకు ్క నమోదు చేసుకోవాలని ఆర్డీవో జగదీష్‌రెడ్డి అన్నారు. ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితాలో మారు ్ప చేర్పులపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు శనివారం పట్టణంలోని కొత్త బస్టాండ్ నుండి గాంధీపార్క్ సెంటర్ వరకు అధికారులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ 2, 3 తేదీలలో ప్రతి పోలింగ్ బూత్ వద్ద బూత్‌స్థాయి అధికారులు పోలింగ్ కేంద్రాల వద్ద ఉండి కొత్తగా ఓటర్ నమోదు చేసుకోవడం, ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులు చేసేందుకు దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. క్షేత్రస్థాయిలో సూపర్‌వైజర్లు పర్యటించి బిఎల్‌వోలు స్వీకరించిన దరఖాస్తులను సేకరించి వాటిని ఉన్నతాదికారులకు అందజేస్తారన్నారు. కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, ఆర్డీవో, తహసిల్దార్లు బూత్ స్థాయిలో పర్యవేక్షణ చేస్తారన్నారు. ఇట్టి అవకాశాన్ని కొత్తగా ఓటు హక్కు పొందేవారు, ఓటర్ జాబితాలో తప ్పడు అడ్రస్ ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో మున ్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, సిఐ రామలింగారెడ్డి, తహసిల్దార్ నాగారు ్జనరెడ్డి, ఎంపిడివోలు, ఎంపివోలు, ఎలక్షన్ డిటిలు, పంచాయితీ కార్యదర్శులు, రెవిన్యు సిబ్బంది, రేషన్ షాప్ డీలర్లు, స ్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు.

## పనిచేసే చోట మహిళలను గౌరవించాలి

సూర్యాపేట రూరల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



పనిచేసే చోట మహిళలపై లైంగిక వేధింపులకు సంబంధించి మహిళా రక్షణ చట్టాలపై అవగాహన పోస్టర్‌ను జిల్లా పోలీస్, భరోసా సెంటర్ ఆధ్వర్యంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, డిఎస్పీలతో కలిసి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనిచేసే మహిళలకు దక్కాల్సి న గౌరవాన్ని ఇవ్వాలని, వారికి సముచిత స్థానాన్ని కల్పించి గౌరవించాలని జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ తెలియజేశారు. పనిచేసే చోట మహిళలను వేధింపులకు గురి చేస్తే అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. వేధింపులపై ధైర్యంగా ఫిర్యాధు చేయాలని కోరారు. వేధింపుల నియంత్రణకు సంబంధించి రాష్ట్ర పోలీస్ మహిళా శిశు సంక్షేమ విభాగం ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ విభాగాల్లో టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్, భరోసా సిబ్బంది పాల్గొన్నారు. సైబర్ సెక్యూరిటీపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు. రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ డైరెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన సైబర్ సెక్యూరిటీ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ సైబర్ సెక్యూరిటీ సెల్ నిర్వహణ అంశాల గురించి ఆయన వివరించారు. సైబర్ మోసాలను ప్రతి ఒక్కరు గ్రహించాలని, సైబర్ సెక్యూరిటీపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, డిఎస్పీలు నాగభూషణం, ప్రకాష్, రవి, సైబర్ సెక్యూరిటీ డిఎస్పీ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రాజేష్, మహేష్, సిఐలు, సిబ్బంది పాల్గొన్నారు.